Follow: @ANNTELUGU

ANN తెలుగు

19-02-2025

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 79 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## బట్టలు ఊడదీసి నిలబెడతా

**ఎల్లకాలం టీడీపీ ప్రభుత్వమే ఉండదు**

సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం

వంశీ పరామర్శ అనంతరం మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర వ్యాఖ్యలు

వివరాలు 3లో

**టాప్ న్యూస్**

### కేసీఆర్ హీరో అయితే ఎందుకు గెలవలేదు

- కులగణన వందశాతం పర్ ఫెక్ట్ గా జరిగింది
- దేశంలో ఇంతవరకు ఎవరూ చేయలే
- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



03

### పటిష్టంగా భూభారతి చట్టం

- తరతరాల సమస్యలకు పరిష్కారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



03

### తెలంగాణ రియల్ హీరో రేవంత్ రెడ్డే

- కేసీఆర్ కానేకాదు..
- ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు



03

## భారత్‌లో టెస్లా

**ఉద్యోగాల జాతర షురూ**

గుజరాత్, ఏపీలో టెస్లా ప్లాంట్లు

ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌లో ఎక్స్ క్లూజివ్ షోరూమ్స్

ఇండియాకు ముందుగా మోడల్ 3, మోడల్ వై

ఇక మెర్సిడెజ్ బెంజ్, బీఎండబ్ల్యూలకు గట్టిపోటీ

టెస్లా భారత్ లోకి దూసుకొస్తోంది. భారత్ లో అడుగు పెట్టేందుకు టెక్ దిగ్గజం టెస్లా ఎంతో కాలంగా ఎదురుచూస్తోంది. ఇక్కడ మార్కెట్ ఓపెన్ చేయాలని ఎలాన్ మస్క్ చాలా ప్రయత్నాలు చేశారు. ఇన్నాళ్ళకు ఇది కార్యరూపం దాల్చింది. భారత ప్రధాని మోదీ అమెరికా పర్యటన తర్వాత మస్క్ భారత్ వైపు వేగంగా అడుగులు వేస్తున్నారు. ప్రధాని మోదీ మస్క్ భేటీ తర్వాత ఇక టెస్లాకు ఎదురులేదని భావించి ఇండియన్ మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నారు. టెస్లా ఫీచర్లను వేరే కారుతో పోల్చడానికి వీలు లేదు. అద్భుతమైన రేంజ్, అదరగొట్టే పెర్ఫార్మెన్స్ రెండూ టెస్లా సొంతం. ఒక భారీ టచ్ స్క్రీన్ లో మనం ఊహించని ఫంక్షన్స్ అనేకం ఉంటాయి. పవర్ ప్యాక్డ్ టెస్లా కారు కోసం వీటిపై లగ్జరీ కార్లపై అభిరుచి ఉన్న అనేకమంది ఎదురుచూస్తున్నారు. టెస్లా ఇండియాకు వస్తున్నందుకు సంకేతంగా ఉద్యోగాల ప్రకటన విడుదల చేశారు.

- మహా, ప్రత్యేకం




02

## సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ ఫస్ట్

**డీప్‌ఫేక్ న్యూస్‌తో చాలా ప్రమాదం.. చెక్ పెట్టాల్సిందే**

నేరం జరగకముందే నిరోధించేలా చర్యలు చేపట్టాలి

'షీల్డ్ కాంక్లేవ్' సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి




**మహా, హైదరాబాద్:** తెలంగాణను సైబర్ సేఫ్టీ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో నేరాల విధానం చాలా వేగంగా మారుతోందన్నారు. ఒకప్పుడు దేశంలో హత్యలు, దోపిడీలు తీవ్ర నేరాలుగా పరిగణించేవారని చెప్పారు. ఇప్పుడు అత్యంత నేరం సైబర్ క్రైమ్ అని అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో మంగళవారం నుంచి రెండు రోజుల పాటు సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో 'షీల్డ్ కాంక్లేవ్2025' సదస్సు నిర్వహిస్తున్నారు. సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించే ఆవిష్కరణలపై కాంక్లేవ్ ఏర్పాటు చేశారు.

మిగతా 3లో

### గ్రామీణ వైద్యులకు అండగా ఉంటాం

- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్
- సమస్యలపై మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చలు




03



### బ్రెజిల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

- స్టార్టప్‌ల అభివృద్ధిలో రేవంత్ సర్కార్ ముందడుగు
- గోయస్ కు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభినందనలు

వివరాలు 4లో



### తెలంగాణ హైకోర్టులో ఓ కేసులో వాదనలు వినిపిస్తూ

- కుప్పకూలిన న్యాయవాది
- ఓ కేసులో వాదనలు వినిపిస్తుండగా కుప్పకూలిన న్యాయవాది వేణుగోపాల్
- వెంటనే ఆసుపత్రికి తరలించిన కోర్టు సిబ్బంది
- మృతి చెందినట్లు ధృవీకరించిన ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు

వివరాలు 4లో



### జగన్ కోసం వెక్కివెక్కి ఏడ్చిన పాప

- మాజీ సీఎం వైఎస్ జగన్ విజయవాడ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం
- తన కుమార్తెను తీసుకుని జగన్ ను కలిసేందుకు వచ్చిన అభిమాని
- అప్పటికే పెద్ద ఎత్తున గుమిగూడిన కార్యకర్తలు, అభిమానులు
- ఆ రద్దీలో జగన్ ను కలవలేననుకున్న చిన్నారి ఒక్కసారిగా ఏడుపు
- అది గమనించిన తన కాన్వాయ్ ను ఆపి ఆ చిన్నారిని దగ్గరకు తీసుకున్న జగన్

వివరాలు 4లో

### ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!

**20న ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకారం**

- సినీ, పారిశ్రామిక ప్రముఖులు, ఇతర దేశాల దౌత్యవేత్తలకు ఆహ్వానం
- హాజరు కానున్న బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి



02

## రియల్ ఎస్టేట్‌పైనే సీఎం ప్రేమ

**ఆడబిడ్డల హామీలు నెరవేరట్లే.. రైతుధర్నాలో కేటీఆర్**

**మహబూబ్ నగర్, మహా:** ఆడబిడ్డలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రేవంత్ రెడ్డి నెరవేర్చలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అవసరమైతే రేపోమాపో రేవంత్ రెడ్డి ఆడబిడ్డల పుస్తెల తాడు కూడా ఎత్తుకుపోతడు అని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప.. స్టేట్ ఫికర్ లేదు అని తీవ్ర విమర్శలు చేశారు. ఆమన్‌గల్‌లో మంగళవారం జరిగిన రైతు దీక్షలో ఆయన మాట్లాడుతూ, ఆడబిడ్డలకు అరచేతిలో స్వర్గం చూపిండు రేవంత్ రెడ్డి.. అత్తకు రూ. 4 వేలు.. కోడలికి రూ. 2500 అన్నాడు. రూ. 500కు సిలిండర్ అన్నడు. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ అన్నడు.. ఇప్పటి వరకు ఏది లేదు. 35 సార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చిండు తప్ప 35 పైసలు ఢిల్లీ నుంచి తేలేదు అని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఇదే కల్వకుర్తి తాలుకాలో, పాలమూరు జిల్లాల్లో రివర్స్ మైగ్రేషన్ ప్రారంభమై వేరే రాష్ట్రాల నుంచి కూలీలు వచ్చారన్నారు.

మిగతా 2లో



## బోనమెత్తి, భేరీ మోగించి..

**పెద్దగట్టు జాతరలో ఎమ్మెల్సీ కవిత**

మహా, సూర్యాపేట: సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి వారి జాతరలో బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. బోనమెత్తి.. భేరీ మోగించి భక్తిని చాటారు. చౌడమ్మ తల్లికి బోనాన్ని సమర్పించారు. లింగమంతుల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలకు అభివాదం చేశారు. కవిత రాకతో అంతా సందడిగా మారింది.



### ఓటరు గుర్తింపు కార్డు తరహాలో స్మార్ట్ రేషన్ కార్డు

- ఏటీఎం కార్డు సైజులో ఉండే చాన్స్
- కార్డుపై కుటుంబ సభ్యుల పేర్లు.. సంఖ్య
- ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖా మంత్రి ఫొటోలు




వివరాలు 3లో

## తెలంగాణకు రూ.16 వేల కోట్ల నిధులివ్వండి

**కేంద్ర జలశక్తి సదస్సులో మంత్రి సీతక్క డిమాండ్**

- రాష్ట్ర అవసరాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలే తప్ప ఇప్పటి వరకు భగీరథకు నిధులు రాలే
- నీతి ఆయోగ్ సిఫార్సులు అమలు చేయండి
- సీతక్క ప్రజంటేషన్ కు ప్రశంసలు

02






# తెలంగాణకు రూ.16 వేల కోట్ల నిధులివ్వండి

## కేంద్ర జలశక్తి సదస్సులో మంత్రి సీతక్క డిమాండ్

- రాష్ట్ర అవసరాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలే తప్ప ఇప్పటి వరకు భగీరథకు నిధులు రాలే
- నీతి ఆయోగ్ సిఫార్సులు అమలుచేయండి
- సీతక్క ప్రజంటేషన్ కు ప్రశంసలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణలోని తాగునీటి వ్యవస్థ స్థిరీకరణ కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తాగునీటి అవసరాలు తీర్చేందుకు నీతి ఆయోగ్ గతంలో సిఫార్సు చేసిన విధంగా కనీసం రూ.16 వేల కోట్లను మంజూరు చేయాలని కోరారు. ప్రతి ఏటా తాగు నీటి అవసరాల కోసం తెలంగాణ ప్రభుత్వం సుమారు రూ. 5 వేల కోట్లను వెచ్చిస్తుందని గుర్తు చేశారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో రెండు రోజుల పాటు జరుగుతున్న అన్ని రాష్ట్రాల తాగు, సాగునీటి పారుదల శాఖ మంత్రుల రెండో సదస్సులో మంత్రి సీతక్క పాల్గొని ప్రసంగించారు.

**రాష్ట్ర అవసరాలపై మంత్రి సీతక్క ప్రజెంటేషన్**

కేంద్ర జల శక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని రాష్ట్రాల మంత్రులు పాల్గోన్న సదస్సులో, తెలంగాణ అమలవుతున్న మిషన్ భగీరథ, ఇతర తాగు నీటి పథకాలను వివరించడంతో పాటు రాష్ట్ర అవసరాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దేశ స్వాతంత్రం నుంచి నేటి వరకు దేశంలో, తెలంగాణ ప్రాంతంలో తాగు నీటి సరఫరా కోసం ఆయా ప్రభుత్వాలు చేపట్టిన చర్యలను మంత్రి సీతక్క ప్రస్తావించారు. మారిన జీవన పరిస్థితులు, ప్రజల అవసరాల నేపథ్యంలో ఊరుమ్మడి బావి నుంచి ఇంటింటికి నల్లా ఏర్పాటు వరకు సాధించిన పురోగతిని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేయి కోట్ల ఖర్చుతో చేపట్టిన మిషన్ భగీరథ పనుల వివరాలను ప్రస్తావించారు.

**ఇంటింటికీ నల్లా**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. నీరు కేవలం ఒక వనరు మాత్రమే కాదని.. అది మానవాళి మనుగడకు జీవనాధారమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీటిని పొందడం ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కు అని, ఆ హక్కుని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే అన్నారు. వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో తాగు నీటి కొరతను తీర్చేందుకు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ తాగు నీటి సరఫరాను పెంపొందించడంలో పంచవర్ష ప్రణాళికలు ఎంతో దోహదపడ్డాయని మంత్రి సీతక్క గుర్తు చేశారు. కేంద్రంలో గత ప్రభుత్వాలు ముందు చూపుతో వ్యవహరించడం వల్ల 1980 నాటికే.. 83% గ్రామీణ ప్రాంతాలకు కనీసం ఒక తాగునీటి వనరు అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ నేషనల్ డ్రింకింగ్ వాటర్ మిషన్ , నేషనల్ రూరల్ డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాలు సురక్షితమైన మంచినీటిని అందించడానికి కృషి చేసాయని తెలిపారు. దానికి కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి నల్లా నీల్లిచ్చే పథకాన్ని అమలు పరుస్తోందని మంత్రి సీతక్క అన్నారు.

**మిషన్ భగీరథలో లోపాలను సరిదిద్దుతున్నాం**

ప్రతి వ్యక్తికి సురక్షిత మంచి నీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను వేల కోట్ల ఖర్చుతో అప్పటి ప్రభుత్వాలు బలోపేతం చేశాయని మంత్రి సీతక్క అన్నారు. ఇందులో భాగంగా 1,59,312 చేతి పంపులను, 14,054 సింగిల్ విలేజ్ స్కీమ్‌లు , 149 మల్టీ విలేజ్ స్కీమ్‌లు , వేలాది పైప్డ్ వాటర్ సప్లై స్కీంలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, లక్షలాది నల్లా కనెక్షన్లతో ప్రజల తాగు నీటి అవసరాలు తీర్చాయన్నారు. అయితే గతంలో ఉన్న తాగు నీటి సరఫరా పథకాలు, మౌలిక సదుపాయాలను అనుసంధానం చేస్తూ ప్రతి మనిషికి రోజుకు సగటున వంద లీటర్ల నీటిని సరఫరా చేసే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకం 2016 లో మొదలయ్యిందని చెప్పారు. రూ. 28 వేల కోట్ల రుణాలతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది, మరింత పటిష్ట పరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

**ప్రత్యామ్నాయ మార్గాలు**

తమ ప్రభుత్వం తాగునీటి స్థిరీకరణ లక్షంగా పని చేస్తుందని మంత్రి సీతక్క వివరించారు. సుదూర ప్రాంతాల నుంచి నీటిని సరఫరా చేసే క్రమంలో కొన్ని సార్లు సమస్యలు తలెత్తుతున్నాయని, ఆయా రిజర్వయర్లలో నీటి కొరత తలెత్తినప్పుడు మిషన్ భగీరథ వ్యవస్థ నిరూపయోగంగా మారే ప్రమాదం ఉందన్నారు. అందుకే లోకల్ సోర్స్ లను వినియోగించుకునేందుకు వీలుగా సమీపంలోని నీటి వనరులను గుర్తించి తాగు నీటి అవసరాలను వాడుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉదాహరణకు, తన ములుగు నియోజకవర్గంలోని కొన్ని మండలాలకు, గూడాలకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలేరు రిజర్వాయర్ నుండి తాగునీటిని పంపింగ్ చేస్తున్నారని...అక్కడ, నీటి మట్టం తగ్గినప్పుడు ఎక్కువ దూరం పంపింగ్ చేయడం సాధ్యం కావడం లేదన్నారు. అందుకే తన నియోజకవర్గానికి సమీపంలో ఉన్న ఉన్న పాకాల సరస్సు వద్ద ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని పంపింగ్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. వేయి కోట్ల వ్యయంతో అనేక నియోజకవర్గాలకు తాగు నీరిచ్చేలా 18 ప్రాజెక్టులను ప్రారంభించినట్లు తెలిపారు.

**కేంద్రం ఆదుకోవాలి**

గత వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా స్థానిక వనరుల నుంచి నీటిని ప్రజలకు అందించేందుకు తమ ప్రభుత్వం రూ.300 కోట్లు వెచ్చించిందన్నారు. భారీ వర్షాల కారణంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మిషన్ భగీరథ పైపులైన్లు తీవ్రంగా దెబ్బతిన్నా...తాత్కాలిక ప్రాతిపదికన స్థానిక వనరుల నుండి తాగు నీటిని అందించడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పారు. మిషన్ భగీరథ ను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మొబైల్ యాప్ ద్వారా నీటి సరఫరా, నిర్వహణ వ్యవస్థను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం 24గంటల పాటు పనిచేసేలా టోల్ ఫ్రీ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించడంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అయితే మిషన్ భగీరథను మరింత పటిష్టపరించేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం ఆర్దిక చేయుత నివ్వాలని మంత్రి సీతక్క కోరారు.

### మిషన్ భగీరథ వ్యవస్థ కు రూ.28 వేల కోట్ల రుణాలు

మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ. 28 వేల కోట్లను బ్యాంకుల నుంచి రుణాల రూపంలో తీసుకున్నామని మంత్రి సీతక్క వివరించారు. ఏటా రూ. 1,185 కోట్లను వార్షిక వడ్డీ ల రూపంలో చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇవి కాకుండా నిర్వహణ, విద్యుత్ ఖర్చుల కోసం ఏటా రూ. 1,527 కోట్లను వెచ్చిస్తున్నామని తెలిపారు. బ్యాంకులకు వార్షిక చెల్లింపులు, కొత్త ప్రాజెక్టులు, కనెక్షన్ల కోసం మొత్తంగా ఏటా రూ. 5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల తాగు నీటి అవసరాల కోసం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ ప్రభుత్వం వేల కోట్లు వెచ్చిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలే తప్ప ఇప్పటి వరకు నిధులు రాలేదని మంత్రి సీతక్క గుర్తు చేసారు. అందుకే గతంలో నీతి ఆయోగ్ సిఫార్సు చేసిన చేసిన విధంగా కనీసం రూ. 16 వేల కోట్లను తెలంగాణకు మంజూరు చేయాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు .

# భారత్‌లో టెస్లా

## ఉద్యోగాల జాతర షురూ

- గుజరాత్, ఏపీలో టెస్లా ప్లాంట్లు
- ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌లో ఎక్స్ క్లూజివ్ షోరూమ్స్
- ఇండియాకు ముందుగా మోడల్ 3, మోడల్ వై
- ఇక మెర్సిడెజ్ బెంజ్, బీఎండబ్ల్యు లకు గట్టిపోటీ

టెస్లా భారత్ లోకి దూసుకొస్తోంది. భారత్ లో అడుగు పెట్టేందుకు టెక్ దిగ్గజం టెస్లా ఎంతో కాలంగా ఎదురుచూస్తోంది. ఇక్కడ మార్కెట్ ఓపెన్ చేయాలని ఎలాన్ మస్క్ చాలా ప్రయత్నాలు చేశారు. ఇన్నాళ్ళకు ఇది కార్యరూపం దాల్చింది. భారత ప్రధాని మోదీ అమెరికా పర్యటన తర్వాత మస్క్ భారత్ వైపు వేగంగా అడుగులు వేస్తున్నారు. ప్రధాని మోదీ మస్క్ భేటీ తర్వాత ఇక టెస్లాకు ఎదురులేదని భావించి ఇండియన్ మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నారు. టెస్లా ఫీచర్లను వేరే కారుతో పోల్చడానికి వీలు లేదు. అద్భుతమైన రేంజ్, అదరగొట్టే పెర్‌ఫార్మెన్స్ రెండూ టెస్లా సొంతం. ఒక భారీ టచ్ స్క్రీన్ లో మనం ఊహించని ఫంక్షన్స్ అనేకం ఉంటాయి. పవర్ ప్యాక్డ్ టెస్లా కారు కోసం వీటిపై లగ్జరీ కార్లపై అభిరుచి ఉన్న అనేకమంది ఎదురుచూస్తున్నారు. టెస్లా ఇండియాకు వస్తున్నందుకు సంకేతంగా ఉద్యోగాల ప్రకటన విడుదల చేశారు.

- మహా, ప్రత్యేకం




కస్టమర్ రిలేటెడ్, బ్యాక్ఎండ్ జాబ్ సహా 13 ఉద్యోగాల భర్తీకి అభ్యర్థులు కావాలంటూ టెస్లా తమ లింక్డిన్ పేజీలో ఓ ప్రకటన చేసింది. ముంబై, ఢిల్లీ రెండు చోట్లా ఈ ఉద్యోగాలు నియమించుకోనున్నట్లు టెస్లా తెలిపింది. కస్టమర్ ఎంగేజ్‌మెంట్ మేనేజర్, డెలివరీ ఆపరేషన్స్ స్పెషలిస్ట్ వంటి ఉద్యోగులను కేవలం ముంబయి కేంద్రంగా మాత్రమే తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇక మరోవైపు భారత్ లో మూడు చోట్ల టెస్లా ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి కూడా సన్నాహాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఒకటి గుజరాత్ లో, మరొకటి ఏపీలో ఉండేలా చేస్తారని అంటున్నారు. టెస్లా ప్లాంట్లతో పాటు ఇండియాలో మూడు షోరూమ్స్ ప్రారంభించాలని కూడా టస్లా ప్లాన్ చేస్తోంది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ సిటీల్లో టెస్లా ఎక్స్ క్లూజివ్ షోరూమ్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**విదేశీకార్లపై సుంకాలు తగ్గింపు**

విదేశాలనుంచి ఇండియాకు వచ్చే కార్ల మీద ఇప్పటివరకు భారీ సుంకాలు విధిస్తున్నారు. అయితే తాజాగా ప్రధాని అమెరికా పర్యటనలో ఎలాన్ మస్క్ తో భేటీ తర్వాత విదేశీ కార్లపై ఉన్న సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో 40 వేల డాలర్ల కంటే ఎక్కువ ఖరీదైన హై ఎండ్ కార్లపై బేసిక్ సుంకం తగ్గనుంది. ఇప్పుడు దీని వలన ఇండియాలో టెస్లా కార్ల ఎంట్రీకి రూట్ క్లియర్ అయినట్లు అయింది. త్వరలోనే టెస్లా కార్లు భారత రోడ్ల మీద తిరగనున్నాయి.

**అదిరిపోయే ఫీచర్లు**

తొందర్లోనే టెస్లా భారత్‌కు రావొచ్చు. ఆ కార్లు రోడ్లపైన తిరగొచ్చు. టెస్లా ఫీచర్లను వేరే కారుతో పోల్చడానికి కూడా కూడా లేదు. ఒక భారీ టచ్ స్క్రీన్ లో మనం ఊహించని ఫంక్షన్స్ అనేకం ఉన్నాయి. టెస్లా సిరీస్‌లో హై అండ్ కాబట్టి ఫీచర్లు ఉన్నాయి. దీనికి ఉన్న పానారోమిక్ విండ్ స్క్రీన్ నుంచి చూస్తుంటే డ్రైవింగ్ చాలా ఆహ్లాదకరంగా ఉంది. దీనికి మన రెగ్యులర్ కార్లలాంటి కీ కాదు. దాని ఫంక్షనింగ్ కూడా పూర్తిగా డిఫరెంట్.

**పవర్ ప్యాక్**

ఎలక్ట్రిక్ కార్ అనగానే రేంజ్ ఉంటే పవర్ ఉండదు.. పవర్ ఉంటే రేంజ్ ఉండదు. కానీ టెస్లా కంప్లీట్ పవర్ ప్యాక్. అద్భుతమైన రేంజ్, అదరగొట్టే పెర్‌ఫార్మెన్స్ రెండూ టెస్లా సొంతం. అందుకే ఈవీ మార్కెట్‌లో దానికి తిరుగులేదు. ఓ సూపర్ కార్ రేంజ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొడుతుంది అది. ఇతర ఈవీలతో పోలిస్తే రేంజ్ కూడా ఎక్కువ. కారు ఇంటీరియర్స్, ఇంజిన్ పెర్‌ఫార్మెన్స్ తీసుకున్నప్పుడు.. ఇది కచ్చితంగా పోటీదారులకు టఫ్ కాంపిటీషన్ ఇస్తుంది.

**ఇండియాకు వచ్చే కార్లు అవే**

టెస్లాలో కొన్ని మోడల్స్ ఉన్నప్పటికీ.. ఇండియాకు ముందుగా మోడల్ 3, మోడల్ వై వస్తాయనుకుంటున్నారు. ఇవి వస్తే.. మెర్సిడెజ్ బెంజ్, బివైడి,, బిఎండబ్ల్యు ఈవిలకు గట్టిపోటీనే ఉంటుంది. మిగతా కాంపిటీటర్స్‌తో పోలిస్తే.. డిజైన్ మినిమలిస్టిక్‌గా, ఫీచర్స్ ఫ్యూచరిస్టిక్‌గా ఉండటం టెస్లా అడ్వాంటేజ్ ఈ కార్లు ఇప్పటికే ప్రపంచంలోని వివిధ మార్కెట్లలో బెస్ట్ సెల్లింగ్ కార్లుగా నిలిచాయి. ఇండియా తప్ప మిగతా మార్కెట్లలో టెస్లా దూసుకెళ్తుంది. మరి ఇండియాలో వాటి ఫ్యూచర్ ఎలా ఉంటుందన్నది ఇప్పుడే పూర్తిగా చెప్పలేం. ఎందుకంటే ఇండియాలో బ్రాండ్, లగ్జరీ కన్నా ప్రైస్ నే ముందుగా చూస్తారు. కాంపిటీటర్స్‌తో పోలిస్తే.. టెస్లా ఖరీదు కాస్త ఎక్కువుగానే ఉండొచ్చు. మార్కెట్‌లోకి రాకముందు ఇప్పుడు తీసుకోవాలంటే.. పూర్తిగా దిగుమతి చేసుకోవాలి కాబట్టి ఇంపోర్ట్ డ్యూటీలతో కలిపి అసలు ధరకన్నా 70 నుండి 100శాతం ఎక్కువుగా ఉండొచ్చు. ఇక లోకల్ టాక్సులు అదనంగా ఉంటాయి. ఆ రకంగా ప్రస్తుతానికి ఇవి ఇప్పటిదాకా అందుబాటులో లేవు. ఇండియాలోకి టెస్లా వస్తే అందుబాటులోకి వచ్చినట్లే.

# రియల్ ఎస్టేట్ పైనే సీఎం ప్రేమ

## ఆడబిడ్డల హామీలు నెరవేరట్లే.. రైతుధర్నాలో కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి)

కానీ రేవంత్ పాలనలో ఏడాది తిరగక ముందే.. లోన్ కట్టలేదని చెప్పి ఇంటికాడ గేట్ ఎత్తుకు పోయారని గుర్తు చేశారు.

**అరచేతిలో స్వర్గం**

సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు అని కేటీఆర్ విమర్శలు చేశారు. మోసగాళ్లను నమ్ముతరు.. అందుకే మోసం చేస్తున్నానని అన్నారు. ఇక తెలుగు భాషలో ఇన్ని తిట్లు ఉంటాయను కోలేదని. కొందరు తిట్లను చూస్తే రోషం ఉన్నోడు అయితే పాడుబాడ్డ బావిలో దుంకి చనిపోతేడు. సిగ్గు లజ్జ లేని బతుకు కాబట్టి బతుకుతుండు రేవంత్ రెడ్డి. ఇన్ని తిట్లు తిన్న సీఎంను ఇప్పటి వరకు చూడలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కులగణన పేరిట బీసీలను మోసం చేసిందని కెటిఆర్ అన్నారు. 420 రోజుల్లో 430 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు... మన పిల్లలు విదేశాలకు పోయి ఉన్నత చదువులు చదువుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణలో 1022 గుకులాలు స్థాపించి, ఒక్కో విద్యార్థి మీద లక్షా 20 వేలు కెసిఆర్ ఖర్చు పెట్టారన్నారు. గురుకుల విద్యార్థులంతా ఐఐటీ, నీట్, ఐఐఎంలో పాసై పెద్ద చదువులు చదివారని అయితే రేవంత్ సన్నాసికి గురుకులాలను నడపడానికి వస్తలేదని దుయ్యబట్టారు. గురుకులాల్లో 56 మంది పిల్లలు చనిపోయారని, . దీన్ని బట్టి కాంగ్రెస్ పాలన ఎంత నిక్రుష్టంగా ఉందో తెలుస్తుంది అని అన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లాలో రుణమాఫీ కాక చందు అనే రైతు బ్యాంక్ ముందు బైక్ కాలబెట్టి నిరసన చెప్పిండు. ఆదిలాబాద్‌లో జాదవ్ రావు అనే రైతు బ్యాంకులోనే ఎండ్రిన్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మేడ్చల్‌లో సురేందర్ రెడ్డి అనే రైతు వ్యవసాయ శాఖ కార్యాలయంలోనే సూసైడ్ చేసుకున్నాడు. చివరకు రియల్ ఎస్టేట్ ఏజెంట్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దరిద్రపు పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. దయచేసి మళ్లీ మోసపోవద్దు అని కేటీఆర్ సూచించారు.



# జగన్ కోసం వెక్కివెక్కి ఏడ్చిన పాప

**విజయవాడ, మహా:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ విజయవాడ పర్యటనలో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించి గాంధీనగర్ జిల్లా జైలు నుంచి తిరిగి తాడేపల్లి బయలుదేరుతున్న సమయంలో ఒక అభిమాని తన కుమార్తెను తీసుకుని జగన్ ను కలిసేందుకు వచ్చారు. అప్పటికే అక్కడ పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు ఉండడంతో ఆ రద్దీలో కలవలేనను కున్న చిన్నారి ఒక్కసారిగా ఏడ్చింది. అది గమనించిన మాజీ సీఎం తన కాన్వాయ్ ను ఆపి ఆ చిన్నారిని దగ్గరకు తీసుకుని నుదిటిపై ముద్దాడారు. దాంతో ఆ పాప కూడా తిరిగి జగన్ ను ముద్దాడింది. అనంతరం సెల్ఫీ కూడా దిగారు. దీంతో ఆ చిన్నారి ఆనందానికి హద్దుల్లేవు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. మంగళవారం వల్లభనేని వంశీతో జగన్ ములాఖత్ అయ్యారు. దాదాపు అరగంట పాటు ఆయనతో ముచ్చటించారు.

### ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి

# 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!

## 20న ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకారం

**సినీ, పారిశ్రామిక ప్రముఖులు, ఇతర దేశాల దౌత్యవేత్తలకు ఆహ్వానం**

**హాజరు కానున్న బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి**



**ఢిల్లీ, మహా:** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవానికి 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, 50 మందికి పైగా సినీ, పారిశ్రామిక ప్రముఖులు, విదేశీ రాయబారులు, కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. దాదాపు 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్తలను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. వీరే కాకుండా, ఢిల్లీకి చెందిన పలువురు రైతులు, మురికివాడల నివాసితులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సైతం ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి హాజరు కానున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఎల్లుండి సాయంత్రం 4.30 గంటలకు నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ఇంకా ప్రకటించలేదు.

## ఓటరు గుర్తింపు కార్డు తరహాలో
# స్మార్ట్ రేషన్ కార్డు

- ఏటీఎం కార్డు సైజులో ఉండే చాన్స్
- కార్డుపై కుటుంబ సభ్యుల పేర్లు.. సంఖ్య
- ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖా మంత్రి ఫొటోలు



**హైదరాబాద్, మహా:** కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను జనవరి 26వ తేదీన ప్రకటించినా.. ఇప్పటికీ ఇంకా కొలిక్కిరాలేదు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ నేపథ్యంలో కోడ్ ముగిసేనాటికి కార్డుల ప్రక్రియను పూర్తి స్థాయిలో కొలిక్కితెచ్చే ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసింది. కొత్త రేషన్ కార్డులను స్మార్ట్ కార్డు తరహాలో ఓటరు గుర్తింపు కార్డు, బ్యాంకు ఎటిఎం కార్డు మాదిరిగా ఉండేలా ప్లాన్ చేసింది. ఇందుకు సంబంధించిన నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరపరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. లబ్ధిదారుడి అడ్రస్ క్యూఆర్ కోడ్ తో పాటు, రేషన్ షాప్ నంబర్ కూడా ఈ కార్డుపై ఉంటుంది. కార్డుపై కుటుంబసభ్యుల పేర్లు.. సంఖ్య కూడా ఉండనుంది. ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖా మంత్రి ఫొటోలు కార్డుపై ఉండనున్నాయి. కొత్త రేషన్ కార్డుల జారీని పౌరసరఫరాల శాఖ ప్రతిష్టాత్మకంగా భావిస్తుండగా, ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉగాది కల్లా తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీచేయడంతో పాటు రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త కార్డులు మహాలక్ష్మి లేదా గృహిణి పేరుతో జారీచేయాలన్న సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. దీనిపై మార్గదర్శకాలు జారీచేయనుంది.

## కేసీఆర్ హీరో అయితే ఎందుకు గెలవలేదు

**కులగణన వందశాతం పర్ ఫెక్ట్ గా జరిగింది**

- దేశంలో ఇంతవరకు ఎవరూ చేయలే
- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రభుత్వం కులగణన వందశాతం సరిగా చేసిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మీడియాతో సుఖేందర్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు.'అసలు కులగణ మీద బీసీల జనాభాపై లెక్క ఎక్కడ ఉంది. దేశంలో ఇదే మొదటిసారి కదా బీసీ కులగణ చేసింది. సమగ్ర కుటుంబ సర్వే అఫీషియల్ రికార్డు లేదు. అసెంబ్లీలో పెడితే రికార్డులో ఉండేది. ప్రజలతో మమేకమైన వాడే నాయకుడు అవుతాడు. కులం,మతం తో సంబంధం ఉండదు. బీజేపీ బీసీ కులగణకు వ్యతిరేకమని అందరికి తెలిసిందే. రాజకీయం,ప్రభుత్వ సంస్థలు ఇతర వ్యవస్థలపై సైతం నమ్మకం తగ్గుతుంది. ఉచితాలపై ఒక కఠినమైన చట్టం రావాల్సిందే. రాష్ట్ర బడ్జెట్‌ను బట్టి పథకాలు ఉండాలి.ఈ ప్రభుత్వ పాలన పర్వాలేదు.కేసీఆర్ త్యాగాలు చేసింది నిజమే.తెలంగాణ ఉద్యమం నడిపించింది వాస్తవమే.కానీ 4కోట్ల ప్రజల హీరో అంటే.. మరి ఎన్నికల్లో 4 కోట్ల ప్రజలు ఓట్లు వేయలేదు కదా.. నువ్వు నేను కోరుకుంటే ఎన్నికలు రావు.ప్రభుత్వం పడిపోతుంది అంటే అది అధికారం కోల్పోయిన బాధలో మాట్లాడుతున్నారని ప్రజలు అనుకుంటారు'అని సుఖేందర్‌రెడ్డి అన్నారు.



## తెలంగాణ హైకోర్టులో ఓ కేసులో వాదనలు వినిపిస్తూ
# కుప్పకూలిన న్యాయవాది

ఓ కేసులో వాదనలు వినిపిస్తుండగా కుప్పకూలిన న్యాయవాది వేణుగోపాల్

వెంటనే ఆసుపత్రికి తరలించిన కోర్టు సిబ్బంది

మృతి చెందినట్లు ధృవీకరించిన ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు





**హైదరాబాద్, మహా:** తెలంగాణ హైకోర్టులో ఒక సీనియర్ న్యాయవాది ఒక కేసులో వాదనలు వినిపిస్తూ గుండెపోటుకు గురై కుప్పకూలిపోయారు. మంగళవారం జరిగిన ఈ ఘటన హైకోర్టులోని తోటి న్యాయవాదులను, కేసు విచారణకు హాజరైన వారిని దిగ్భ్రాంతికి గురి చేసింది. గుండెపోటుకు గురైన న్యాయవాదిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. 21వ కోర్టు హాలులో న్యాయవాది వేణుగోపాలరావు ఒక కేసు విషయమై వాదనలు వినిపిస్తుండగా ఒక్కసారిగా నేలకొరిగారు. వెంటనే స్పందించిన న్యాయమూర్తి, తోటి న్యాయవాదులు ఆయనను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. న్యాయవాది వేణుగోపాలరావు మృతికి సంతాపంగా 21వ కోర్టు హాలులో న్యాయమూర్తి విచారణను నిలిపివేశారు. మిగిలిన కోర్టు హాళ్లలో కూడా రెగ్యులర్ పిటిషన్ల విచారణను వాయిదా వేశారు.

## పటిష్టంగా భూభారతి చట్టం



**మహా:** కొత్త రెవెన్యూ చట్టం భూ భారతి విధివిధానాలు పటిష్టంగా రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ఎంసీహెచ్‌ఆర్డీలో రెవెన్యూశాఖ అధికారులతో సమీక్ష జరిపిన పొంగులేటి.. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన రెవెన్యూ చట్టంలో అన్నీ లోపాలు,లొసుగులే ఉన్నాయన్నారు. చట్టం తీసుకొచ్చి మూడేళ్ళు అయినా విధివిధానాలు రూపొందించలేదన్నారు. మేధావులు,నిపుణులతో చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిని తీసుకొచ్చిందని మంత్రి చెప్పారు . భూ భారతి చట్టం తరతరాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. వీలైనంత త్వరగా విధివిధానాల రూపొందించి.. భూ భారతి రెవెన్యూ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం పెను మార్పులు తీసుకొస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు. ఈ నూతన చట్టం ద్వారా భూ యాజమాన్య హక్కులనే గాకుండా వారి జీవితాలను ఆత్మగౌరవాన్ని ఆర్థిక స్వతంత్ర్యాన్ని తీసుకువస్తుంది" అని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, సిసిఎల్ఏ పీడీ సిఎంఆర్ఓ శ్రీ మకరంద్, భూ చట్ట నిపుణులు శ్రీ భూమి సునిల్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజ్గిరి, వికారాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల కలెక్టర్లు వివిధ జిల్లాల ఆర్డిఓలు, తహసీల్దార్లు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రియల్ హీరో రేవంత్‌రెడ్డే

**కేసీఆర్ కానేకాదు.. ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు**



**మహా, హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రియల్ హీరో రేవంత్‌రెడ్డే నని, కేసీఆర్ కానేకాదని ఎంపీ అన్నారు. 'నా తండ్రి నాకే కాదు.. మొత్తం తెలంగాణకే హీరో' అని నిన్న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తాజాగా కేటీఆర్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణ హీరో అని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో నిజమైన హీరో సీఎం రేవంత్ రెడ్డే అని అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో చేయలేని అనేక అభివృద్ధి, సంక్షేమ పనులను రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఏడాది కాలంలో చేసి చూపించారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కుల గణన చేసి కులాల లెక్కలు తేల్చిన ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు. రాష్ట్రంలో 56 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసి పనులు ప్రారంభించిన ఘనత కూడా రేవంత్ రెడ్డిదే అన్నారు.

**ఒక్క ఏడాది కాలంలోనే..**

25 ఎకరాల స్థలంలో రూ.200 కోట్లతో ఒక్కొక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహాయ పడేలా ఒక్కో లబ్ధిదారుడికి రూ.5 లక్షలు ఇస్తున్నారని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు 55 వేల ఉద్యోగాలు, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షలు, ప్రజా భవన్ పెట్టి ప్రజావాణి కింద ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఫోర్త్ సిటీ ఏర్పాటు చేయబోతున్నారు. ఇవన్నీ ఏడాది కాలంలోనే రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. అందుకే తెలంగాణ రియల్ హీరో రేవంత్ రెడ్డి అంటున్నానని చెప్పారు.

## బట్టలు ఊడదీసి నిలబెడతా



**విజయవాడ, మహా:** ఎల్లకాలం టీడీపీ ప్రభుత్వమే అధికారంలోకి ఉండదని , ఇష్టానుసారం ప్రవర్తిస్తున్న పోలీసులను ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి బట్టలు ఊడదీసి నిలబెడతామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్వరంతో పోలీసులను హెచ్చరించారు. విజయవాడ జైలులో వైసీపీ నేత వల్లభనేని వంశీని పరామర్శించిన తర్వాత జగన్ మీడియాతో మాట్లాడారు. అధికారులు.. కూటమి ప్రభుత్వం అన్యాయంలో మీరు భాగం కావొద్దు. మీ టోపీపై ఉన్న సింహాలకు సెల్యూట్ చేయండి. అన్యాయం చేసిన అధికారులు, నేతల్ని బట్టలూడదీసి నిలబెడతాం. రిటైర్ అయినా.. సప్తసముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం. అన్యాయం చేసేవారిని చట్టం ముందు నిలబెడతాం. న్యాయం జరిగేలా చేస్తాం.. అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ జైలులోని రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యారు. జైలులో వంశీని పరామర్శించారు. అక్రమ కేసులపై పోరాటం చేద్దామని, పార్టీ నేతల అక్రమ అరెస్టులపై న్యాయ పోరాటం కొనసాగిస్తామని వంశీకి జగన్ ధైర్యం చెప్పారు. ములాఖత్ అనంతరం వైసీపీ అధినేత జగన్ మీడియాతో మాట్లాడుతూ.. వల్లభనేని వంశీ అరెస్టుతో రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్‌కు అద్దం పడుతోందన్నారు. కేవలం వంశీపై కక్షతో చంద్రబాబు చేస్తున్న కుట్ర అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మరో ఐదు జిల్లాలకు బీజేపీ అధ్యక్షుల ప్రకటన



**హైదరాబాద్, మహా:** తెలంగాణలో మరో ఐదు జిల్లాల పార్టీ అధ్యక్షులను అనౌన్స్ చేసింది బీజేపీ అధిష్టానం. ఇందులో నారాయణపేట జిల్లా అధ్యక్షుడిగా కె.సత్య యాదవ్, సూర్యపేట శ్రీలతరెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా రితేష్‌రాథోడ్, సిద్దిపేట బైరి శంకర్ ముదిరాజ్, సిరిసిల్ల ఆర్.గోపి ముదిరాజ్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. తెలంగాణలో బిజెపి విభజన ప్రకారం మొత్తం 38 జిల్లాలు ఉన్నాయి. ఇప్పటికి 28 జిల్లాలకు సంబంధించి అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ మరో పది జిల్లాలను పెండింగ్ లో పెట్టింది.

## సైబర్ నేరాల నియంత్రణలో
# తెలంగాణ ఫస్ట్



(మొదటిపేజీ తరువాయి)

ఇందులో భాగంగా సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్, సైబర్ ఫ్యూజన్ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. సీఎంతో పాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పోలీస్ అధికారులు నిరంతర కృషితో తెలంగాణలో సైబర్ నేరాలు కట్టడి చేస్తున్నామన్నారు.

### సైబర్ నేరాల నియంత్రణలో టాప్..

సైబర్ క్రైమ్‌ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందని సీఎం తెలిపారు. ఈ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేరం జరిగిన తర్వాత నిందితులను పట్టుకోవడం కన్నా, నేరం జరగకుండానే నిరోధించేలా అడుగులు వేయాలన్నారు. తెలంగాణను సైబర్ సేఫ్టీ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. దేశం మొత్తం ఒక తాటిపైకి వచ్చి సైబర్ క్రైమ్‌పై పోరాటం చేయాల్సి అవసరం ఉందని అన్నారు. డీప్ ఫేక్ న్యూస్‌తో ప్రమాదం పొంచి ఉందని, తప్పుడు వార్తల విషయంలో సోషల్ మీడియాను కంట్రోల్ చేయాలని అన్నారు. అలాంటి సమాచారం సమాజానికి శ్రేయస్కరం కాదన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు. అలాగే ఆర్థిక నేరాలను నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుదామన్నారు.

### సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930..

సమాజంలో వస్తున్న మార్పులు, సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన చేశారు సీఎం. సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. సైబర్ క్రైం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో 14 రాష్ట్రాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సైబర్ నేరాల నిరోధానికి దేశం మొత్తం యూనిట్‌గా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులను సీఎం రేవంత్ అభినందించారు.

### రోబోతో మాట్లాడిన సీఎం

కాంక్లేవ్‌లో ఏర్పాటు చేసిన రోబోతో సీఎం రేవంత్ రెడ్డి ముచ్చటించారు. ఈ సందర్భంగా రోబోకు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు షేక్‌హ్యాండ్ ఇచ్చారు. ఇక, అధికారులతో రోబో వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## వేములవాడలో మహా శివరాత్రి
# మహోత్సవాలు

**ముఖ్యమంత్రి రేవంత్‌కు ఆహ్వానం**

**హైదరాబాద్, మహా:** వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన మహా శివరాత్రి మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గని ఆహ్వానించారు. ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ తో పాటు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు, అధికారులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసి ఆ మేరకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా వేములవాడ ఆలయ అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రి ఆ ప్రతినిధి బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

## బ్రెజిల్ కంపెనీతో
## రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో పెట్టుబడులు పెంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు స్టార్టప్‌ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్ , బ్రెజిల్ కు చెందిన గోయస్ కంపెనీ ఆధ్వర్యంలో పనిచేసే హబ్ గోయస్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.. ఆ సంస్థ ప్రతినిధులతో నేడు హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో ఈ సమావేశం జరిగింది. మీటింగ్ అనంతరం టీ హబ్ సిఈ ఓ అజిత్ జాగిర్దార్, గోయస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనాకు వచ్చారు. ప్రధానంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రిటెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.మార్కెట్ యాక్సెస్‌తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై టీహబ్ , హబ్ గోయస్ కలిసి పని చేస్తాయని.. రెండు దేశాల స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయనుందని వెల్లడించారు.

## గ్రామీణ వైద్యులకు అండగా ఉంటాం

- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్
- సమస్యలపై మంత్రి దామోదరతో చర్చలు

**హైదరాబాద్, మహా:** ఆర్ఎంపీ, పీఎంపీ లు గ్రామీణ వైద్య వ్యవస్థకు బలమైన పునాది అని, వారి సమస్యలు పరిష్కరిస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఇందిరాపార్కులో జరిగిన గ్రామీణ వైద్యుల ఆత్మ గౌరవ సభ లో పాల్గొని, వారి సమస్యలు, అడ్డంకులు గురించి తెలుసుకుని, మంత్రి దామోదర రాజనర్సింహ తో చర్చించారు. ఆర్ ఎంపీల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడుల విషయంలో సీఎం తో చర్చిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని, రైతుల, విద్య, వైద్యం అభివృద్ధి మాతమ ముఖ్య ప్రాధాన్యత అన్నారు. తాము ఇచ్చిన ప్రతి మాటకు నిలబడతామన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం నేతలు పాల్గొన్నారు.



సూర్య vs సూర్య. ఆకాశాన సూర్యుడు. భూమిపై మరో ప్రతిసృష్టి. ఈ కృత్రిమ సూర్యుడిని ప్రకృతి అంగీకరిస్తుందా? ప్రతిసృష్టి తయారుచేయాలన్న ఆలోచన భారత్ కు ఎందుకు వచ్చింది? ఇది భారత సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తుందా? అత్యాశ, అర్థంలేని ప్రణాళికలతో ప్రకృతి ఆగ్రహానికి కారణమవుతుందా? భారత ప్రధాని ఈ సన్ సృష్టి కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారా? అంతా ఆసక్తికరం. సూరీడు ఆకాశానే ఉంటాడు. కానీ భూమిపై కూడా ఉంటాడని భారత్ చెప్పబోతుంది. భారత్ అణు కార్యక్రమాలు సూపర్ ఫాస్ట్‌గా దూసుకెళ్తున్న తరుణంలో.. సూర్యుడికి ప్రతిసృష్టి చేయడంలో కూడా పురోగతి సాధిస్తున్నారు. ప్రధాని మోదీ తాజా ఫ్రాన్స్ పర్యటనలో దీనికి సంబంధించిన ఆసక్తికర అప్ డేట్ వెలుగులోకి వచ్చింది. భారత్ సహకారంతో చేపట్టిన మినీ సూర్యుడి ప్రాజెక్ట్‌ను మోదీ సందర్శించడంతో పాటు ప్రాజెక్టు పురోగతి చూసి ఆశ్చర్యపోయారట. మేడ్ ఇన్ ఇండియా అని గర్వంగా చెప్పేశారట. ఇంతకీ మినీసన్ అంటే రోబోనా? సన్ సృష్టికి భూమి ఎలా ఉంటుంది? దాని ప్రభావమెంత? అన్నీ తెలుసుకుందాం.

- మహా, ప్రత్యేకం



# సూర్య vs సూర్య

## భూమిపై మరో సన్ సృష్టి.. భారత్ కీలక భాగస్వామి

### భూమిపై తొలి సన్

మోదీ ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి.. దక్షిణ ఫ్రాన్స్‌లోని అంతర్జాతీయ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్-ఐటిఈఆర్ ప్రాజెక్టును సందర్శించారు. "ది వే" అని పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.. భూమిపైన 'మినీ సూర్యుణ్ని' సృష్టిస్తున్నారు. అంతరిక్షంలో భగ భగ మండే సూర్యుడి శక్తి లాంటి అత్యున్నత శక్తిని ఇక్కడ సృష్టిస్తున్నారు. న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియ ద్వారా పారిశ్రామిక స్థాయిలో న్యూక్లియర్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. అందుకే, ఈ ప్రాజెక్ట్‌తో.. భూమిపై మొట్టమొదటి "మినీ సన్" అభివృద్ధి జరుగుతోందనే అంశం ఆసక్తిని రేపుతోంది. ఈ ప్రదేశాన్ని ప్రధాని మోదీసందర్శించిన తర్వాత ఈ ఆర్టిఫిషియల్ సన్ 'పై మరింత చర్చ జరుగుతోంది.



### 33 దేశాల సహకారం

మొదటిసారిగా 2006లో పారిస్‌లోని ఎలిసీ ప్యాలెస్‌లో అమెరికా, యూరోపియన్ యూనియన్, రష్యా, చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియాలు కలిసి అంగీకరించాయి. కాగా.. ఇప్పుడు, ఈ ప్రయత్నంలో 33 దేశాలు సహకరిస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టుకు సహకారం అందిస్తున్న ఏడు ఐటీఈఆర్ సభ్యుల్లో భారత్ కీలక సభ్యదేశంగా ఉంది. దాదాపు 200 మంది భారతీయ శాస్త్రవేత్తలు, సహచరులు.. అలాగే ఎల్ అండ్ టి, టీసీఎస్, వంటి ప్రముఖ సంస్థలు ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నాయి. 1985లోనే ఈ అంతర్జాతీయ ఉమ్మడి ప్రయోగం అనే ఆలోచన మొదలయ్యింది. అలా అనుకున్నప్పటి నుండి వేలాది మంది ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు ఈప్రాజెక్టు రూపకల్పనలో తమ వంతు పని మొదలుపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్ 2034లో శాస్త్రీయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తుంది. అలాగే, 2036లో డ్యూటెరియం ప్లాస్మాలపై, పూర్తి అయస్కాంత శక్తితో పని మొదలౌతుందని అనుకుంటున్నారు. నిజానికి, ఈ ప్రాజెక్ట్ అసలు ప్లాన్‌తో పోలిస్తే ఇది మూడు సంవత్సరాల ఆలస్యం అయ్యింది. అయినప్పటికీ, దీని సంబంధిత ఫ్యూజన్ ఇంధనం డ్యూటెరియం-ట్రిటియంతో ఆపరేషన్ 2039లో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.

### భారత్ కీలక భాగస్వామి

సూర్యుడు, నక్షత్రాలకు శక్తినిచ్చే న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని ఉపయోగించడమే ఐటీఈఆర్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా స్థిరమైన, కార్బన్-ఉద్గారరహిత క్లీన్ ఎనర్జీని సృష్టించాలని ఎంతో కాలంగా ప్రపంచ దేశాలు ఆలోచిస్తున్నాయి. కాగా, ఫ్రాన్స్ నేలపై తలపెట్టిన ఈ ప్రపంచ ప్రాజెక్ట్‌లో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ భారీ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో 10శాతం వాటా.. అంటే, రూ.17 వేల 500 కోట్లు భారతదేశం ఖర్చు చేస్తోంది. ఇది మాత్రమే కాదు.. ఈ ప్రత్యేకమైన రియాక్టర్‌లోని అతిపెద్ద భాగమైన రిఫ్రిజిరేటర్‌ను కూడా భారతదేశమే అందిస్తోంది. అంటే, ఈ ప్రాజెక్ట్‌లోని కీలక, ప్రధాన మిషన్‌పై 'మేడ్ ఇన్ ఇండియా' స్టాంప్ కనిపిస్తుంది. ఈ ఐటీఆర్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని కాడరాచే ప్రాంతంలో నిర్మాణ స్థాయిలో ఉంది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ ద్వారా మొదటి ప్లాస్మాను సృష్టించాలని భావిస్తున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యి, పనిచేయడం ప్రారంభించగానే.. ఐటీఈఆర్ దాని ఫ్యూజన్ ప్రతిచర్యను మొదలుపెట్టడానికి, ఎక్కువ ఎనర్జీని ఉత్పత్తి చేసే మొదటి భారీ-స్థాయి ఫ్యూజన్ రియాక్టర్ కావాల్సి ఉంది. ఇక, ప్రపంచంలోనే అతిపెద్ద టోకామాక్ అనే అయస్కాంత ఫ్యూజన్ పరికరాన్ని అసెంబుల్ చేయడంతో సహా, మండుతున్న ప్లాస్మాను సృష్టించి, దాన్ని నియంత్రించి, చివరికి 500 మెగా వాట్ల న్యూక్లియర్ ఫ్యూజన్ శక్తిని ఉత్పత్తి చేసే అయస్కాంత ఫ్యూజన్ పరికరం పని ఇప్పటికే పూర్తయ్యింది.

### ఆలస్యం.. ఆందోళన

ఫ్రాన్స్‌లో నిర్మిస్తున్న ఈ మినీ సూర్యుడి ప్రాజెక్ట్‌ను ముందుగా 2021 నాటికి పూర్తయ్యేలా ప్లాన్ చేశారు. భారత్ సహా అమెరికా, చైనా, రష్యా, దక్షిణకొరియా, ఈయూ, జపాన్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఒసామూ మోటోజిమా నేతృత్వంలో సంయుక్తంగా దీనిపై కృషిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా, 2014లో 800 మంది శాస్త్రవేత్తలు సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమై ప్రణాళికలు రూపొందించారు. సూర్యుడిలో నిరంతరం మండుతూ ఏవిధంగా వేడి ఉత్పన్నమవుతుందో అటువంటి ప్రక్రియను ఈ అణురియాక్టర్‌లో జరిపి, దాని నుండి విడుదలైన వేడితో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అంతర్జాతీయ శాస్త్రవేత్తలు నడుంబిగించారు. అయితే సాధ్యం కాలేదు. సూర్యుడి నుంచి వేడి పుట్టడానికి న్యూక్లియర్ ఫ్యూజనే కారణం. అణు విద్యుత్ కేంద్రాల్లో అణు విచ్ఛిత్తిని ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. కాగా, ఈ రెండూ ప్రక్రియలను అణ్వాయుధాల తయారీలో కూడా వాడతారు. అందుకే, చైనా తయారు చేస్తున్న సరిగ్గా ఇలాంటి కృత్రిమ సూర్యుడి గురించి ఆందోళనలు కూడా వస్తున్నాయి.




### చైనాలో విస్తృతంగా...

చైనాలోని నైరుతి ప్రాంతంలో ఉన్న మియాన్యాంగ్ సిటీలో భారీ ఎత్తున లేజర్-ఇగ్నిటెడ్ న్యూక్లియర్ ఫ్యూజన్ పరిశోధన కేంద్రాన్ని చైనా నిర్మిస్తోంది. దీనిని, అధునాతన పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తి కోసం మాత్రమే కాకుండా.. అణ్వాయుధాల పరిశోధనా, తయారీని మెరుగు పరచడానికి కూడా వాడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. అయితే, చైనా రహస్యంగా ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి చేయడం.. ఆధునిక అణు పరిశోధనల్లో చైనా ఎంత విస్తృతంగా పనిచేస్తుందో తెలియజేస్తుంది. సాంప్రదాయ అణు పరీక్షలు అవసరం లేకుండా.. అణ్వాయుధ కేంద్రాన్ని బలోపేతం చేసే ప్రయోగాలకు చైనా సిద్ధమవుతోందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. యువ భారతీయ ఇంజనీర్లు కలిసి తయారు చేస్తున్న ఈ మిలియన్ ముక్కల భారీ పజిల్ లాంటి మినీ సూర్యుడి తయారీలో సంక్లిష్టతలను భారతదేశం సంపూర్ణంగా నేర్చుకోవాలంటే.. పూర్తి స్థాయి సిబ్బందిని పంపించడం చాలా ముఖ్యం. దీనికి సంబంధించి అన్ని విభాగాల్లో భారతీయులు ఉన్నప్పుడే.. భారతదేశం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డ్రాయింగ్‌లు, బ్లూప్రింట్‌లు పొందడానికి అవకాశం ఉంటుంది. అయితే తాజా మోదీ పర్యటన తర్వాత మినీ సన్ పై భారత్ వ్యూహం మారుతోంది.

ROBOTICS TECHNOLOGIES
WWW.ROBOTICSTECHNO.COM

WWW.ROBOTICSTECHNO.COM

# URGENT JOB OPENINGS FOR HUMAN RESOURCES (HR) SPECIALISTS

**FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL**

**SALARY** : **RS. 14,000/- PER MONTH**
VERY LIMITED HOSTEL VACANCIES

**QUALIFICATION** : **BACHELORS**

**EXPERIENCE** : **FRESHERS**

- FREE HOSTEL ACCOMMODATION NEARBY OFFICE
- FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL
- SALARY HIKE: AFTER COMPLETING 6 MONTHS
- HR SPECIAL INCENTIVES & BONUSES
- FREE WI-FI, TV & QUALITY FOOD IN THE HOSTEL
- WORKING DAYS: MONDAY TO FRIDAY (US TIMINGS) ONSITE
- WEEK-OFFS: SATURDAY & SUNDAY
- JOB LOCATION: BANJARA HILLS, HYDERABAD
- EXCELLENT ENGLISH COMMUNICATION REQUIRED



**INDIA BRANCH**
43/A/1, RD NO. 12, UNION BANK ATM LANE MLA COLONY, BANJARA HILLS HYDERABAD-34

**TEXAS BRANCH**
423 W WHEATLAND RD, SUITE 103A, DUNCANVILLE
TEXAS 75116-4605. UNITED STATES

**VERMONT BRANCH**
69 ALLEN ST RUTLAND
VERMONT 05701, UNITED STATES

**OKLAHOMA BRANCH**
322 N 3RD AVE,
DURANT, OKLAHOMA 74701,
UNITED STATES

**NEBRASKA BRANCH**
639 5 LOCUST ST,
GRAND ISLAND
NEBRASKA 68801,
UNITED STATES

**INTERVIEWS TIMINGS**
**11 AM TO 1 PM**

**HR RECRUITER PHONE**
**95159 79925**

**OFFICE PHONE:**
**99085 31646, 80196 01108**

## INTERVIEWS ADDRESS
43/A/1, RD NO. 12 UNION BANK ATM LANE, MLA COLONY BANJARA HILLS, HYDERABAD - 34

## డిసిసిబి చైర్మన్ల పదవి కాలం పొడగింపుతో

### ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు



**ఇబ్రహీంపట్నం, మహా:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ వైస్ చైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవి కాలం ఈనెల 14న ముగియడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా టిజిసిఏబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, డిసిసిబి చైర్మన్ల పదవీకాలం పొడగించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కోదూరు జానారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మా పదవి కాలం పొడిగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరో 6 నెలలు రైతులకు సేవ చేసే అవకాశం మాకు రావడం ఆనందంగా ఉందని, ప్రభుత్వం మాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు రైతులకు సహకార సంఘాల ఆధ్వర్యంలో రుణాలు అందించి రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్లు దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భోజరెడ్డి, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులు స్వీకరించిన మంత్రి కొండా సురేఖ



**హనుమకొండ, మహా:** హనుమకొండ రామ్ నగర్ లోని రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ నివాసంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని వారి నివాసానికి చేరుకుని తమ సమస్యలను మంత్రికి విన్నవించారు. వారి వినతులు విన్న మంత్రి కొండా సురేఖ సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ కాస్త మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మంత్రి సురేఖ ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అలాగే ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని మంత్రి కొండా సురేఖ వారికి భరోసానిచ్చారు.



## చిన్నారులకు కంది శ్రీనివాస రెడ్డి

### చిరు సత్కారం

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ పట్టణం బొక్కల్‌గూడలోని అరేబియన్ అతిథి గృహంలో జమియత్ ఉలేమాఎహింద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పట్టణానికి చెందిన ఉర్దూ కవి మౌలానా రహీమ్ జాకీర్ కుమారులు అబ్దుల్ రెహమాన్ , నోమన్ అసద్ లు నాత్ చదివి వినిపించారు.చిన్న వయసులోనే వారి విద్యాసామర్థ్యానికి ముగ్ధుడైన కంది శ్రీనివాస రెడ్డి చిన్నారులను శాలువలతో సత్కరించి చిరు నగదు పురస్కారాన్ని అందించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జమియత్ ఉలేమాఎహింద్ అధ్యక్షుడు హాఫీజ్ అబూ బకర్ హమీద్ , మౌలానా అస్లాం నఫ్థా, మౌలానా ముహమ్మద్ ఉస్మాన్ ఖాస్మి, హాఫీజ్ ముహమ్మద్ మంజూర్ అహ్మద్, హాఫీజ్ షేక్ అహ్మద్, జిల్లా అధ్యక్షుడు ఖాజీ సయ్యద్ నదీముద్దీన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ ముజాహిద్ , ఖిజర్ పాషా, సయ్యద్ షౌకత్ అలీ, అతిఖుర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు. .

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవాల్సిందే

- సీపీఎం అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహా
- గతంలో భూ పోరాటాలు చేసి.. భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదే

**అబ్దుల్లాపూర్ మెట్, మహా:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవాల్సిందేనని సీపీఎం అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహా అన్నారు. రాకేష్ మాస్టర్ కళా నిలయంలో మంగళవారం మండల కమిటీ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు ఆలేటి ఆటం అధ్యక్షత వహించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహా మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అలాగే ఇంటి స్థలాలు ఇవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో భూ పోరాటలు చేసి.. భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకే దక్కిందన్నారు. ఇప్పుడు కూడా పోరాడేదీ కమ్యూనిస్టులేనన్నారు. ఎవరో వస్తారని.. ఎవరో ఇస్తారు అనే



భ్రమల నుంచి బయట వచ్చి.. ఇంటి కోసం, ఇండ్ల స్థలాల కోసం పోరాటాలకు ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదే విధంగా స్థానిక సమస్యల పరిష్కారానికి, భవిష్యత్లో ప్రజలందరినీ సమీకరిస్తూ ముందుకు వెళుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద కుట్రలను సాగనివ్వకుండా ప్రజలంతా హిందూ, ముస్లిం క్రైస్తవులందరూ సమైక్యంగా కలిసి ఉంటూ.. మతోన్మాద కుట్రాలను తిప్పికొట్టాలన్నారు.



## గుట్కా స్థావరాలపై టాస్క్ ఫోర్స్

### పోలీసుల దాడులు

**భారీగా నిషేదిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం**

**వరంగల్, మహా:** వరంగల్ జిల్లాలో టాస్క్ ఫోర్స్ పోలీసులు నిల్వ ఉంచిన నిషేధిత గుట్కా స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టెవాడ, గీసుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలలో అక్రమంగా నిల్వ ఉంచిన 13.27 లక్షల విలువ గల ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల తోపాటు ఒక ఆటో రిక్షాను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా ఇద్దరు వ్యక్తుల ను కూడా అదుపులోకి తీసుకోగా మరొకరు పరారీలో ఉన్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు వెల్లడించారు.

## జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నూతన పెట్రోల్ బంకు ప్రారంభం

**డాక్టర్ సౌమ్య మిశ్రా.. ఐ.పి.ఎస్ జైలు శాఖ డైరెక్టర్ జనరల్**





**వరంగల్, మహా:** వరంగల్ జిల్లా మామునూరు లోని కేంద్ర కారాగారం ఆవరణలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో స్థాపించబడిన నూతన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఐ.పి.ఎస్ జైలు శాఖ డైరెక్టర్ జనరల్ హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ మాట్లాడుతూ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకులు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను ప్రజలకు అందజేస్తుందని, ఈ బంకులలో విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకు వచ్చి వారికి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ జైళ్ల శాఖ ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా పెట్రోలు బంకులను నిర్వహించడం మా శాఖ ముఖ్య ఉద్దేశమని డీజీ పేర్కొన్నారు. అనంతరం కళాసాగర్, పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ కేంద్రకారాగారము, వరంగల్మామునూరుజైలునందుఎన్నోరకాలస్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను చేపడుతున్నామని, నూతనంగా ప్రారంభించ బడుతున్న ఈ పెట్రోల్ బంకు లో పని చేయుటకు విడుదలైన 8 మంది ఖైదీలకు ఉపాధి కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న వరంగల్ రేంజ్ డీఐజీ శ్రీ ఎం.సంపత్, వరంగల్ జిల్లా కలెక్టర్



డాక్టర్ సత్య శారద ఐఏఎస్, నితిన్ సేలుకర్, భారత్ పెట్రోలియం స్టేట్ హెడ్ (రిటైల్,తెలంగాణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట వేద పండితులు ముఖ్య అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కస్టమర్లకు ఎలాంటి కల్తీ లేని నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించడమే కాకుండా ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్న జైళ్ల శాఖ పనితీరు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారము వరంగల్ పర్యవేక్షణ అధికారి టి.కళాసాగర్, ఉపపర్యవేక్షణ అధికారులు వెంకటేశ్వర స్వామి, ఎం.జ్యోతి, జైలరు కె. పూర్ణచందర్, డిప్యూటీ జైలర్లు కారాగార సిబ్బంది, ఎం. రమేష్ అడిషనల్ కమాండెంట్, ఫోర్త్ బెటాలియన్, బిశ్వరూప్ రాయ్, టెరిటరీ మేనేజర్ బిపిసిఎల్ వరంగల్, తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన టిప్పర్ లారీ



**వరంగల్, మహా:** నర్సంపేట రహదారి నుంచి వరంగల్ వైపు వస్తున్న టిప్పర్ లారీ కారు ను ఓవర్టేక్ చేస్తూన్న క్రమంలో వరంగల్ నగరంలోని లేబర్ కాలనీ అపోలో ఫార్మసి వద్ద ఢీకొట్టగా కారు నుజ్జు నుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో కారులోని వ్యక్తులకు స్వల్ప గాయాలు కావడంతో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## డ్రైన్ నిర్మాణానికి సహకరించండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**వరంగల్, మహా:** వరంగల్ నగర పరిధిలోని 42 వ డివిజన్ లోని స్థానిక కాలనీవాసులు డ్రైన్ నిర్మాణానికి సహకరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. 42 వ డివిజన్ లోని తెలంగాణ కాలనీలో డ్రైన్ ఏర్పాటుకు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల యొక్క సౌకర్యార్థం డ్రైన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకోసం స్థానికుల తో పాటు సదరు యాజమాన్యం సహకరించాలని వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఇన్చార్జి సిపి రవీంద్ర రడేకర్, ఈ ఈ శ్రీనివాస్, టి పి ఎస్ అనిల్, ఏ ఈ మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడితే చదివితేనే

### ఉజ్వల భవిషత్

**అబ్దుల్లాపూర్మెట్, మహా :** కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరులోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఇన్స్పైర్, ఇగ్నైట్ ఫౌండేషన్, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రవాణాశాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులను కష్టపడి చదివితే ఉజ్వల భవిషత్ ఉంటుందని అన్నారు. ఇన్స్పైర్, ఇగ్నైట్ ఫౌండేషన్ ద్వారా మానవతా విలువలు ఆచరించబడతాయని అన్నారు. 327 గురుకులాల్లో మనలో ఉన్న అధైర్యం దూరం తొలి మనలో విశ్వాసాన్ని పెంచడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతయని అన్నారు. లక్ష్యం సాధించాలంటే దాని వెనుకలో ఎంత కష్టం ఉంటుందన్నారు. అబ్దుల్ కలాం కళాలు కని... వాటిని నిజం చేసుకోవాలన్నారని తెలిపారు. ప్రపంచ స్థాయిలో మంచి పేరు, ప్రఖ్యాతలు సాధించలంటే... మంచి డాక్టర్ కానీ ,ఇంజనీర్ కానీ, మంచి ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే సూర్యోదయం కంటే ముందే నిద్రలేచి మన దినచర్యను ప్రారంభించాలని.. మన లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి నిమిష ముఖ్యమేనని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో అందరూ మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యా శాఖ అధికారులతో పాఠశాల ప్రిన్సిపల్ లతో హైదరాబాద్ ఇన్చార్జ్ మినిస్టర్ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ , ఇతర ఐఎస్ఐలు గురుకులాల్లో చదివి వచ్చిన వారేనని గుర్తుచేవారు.

## సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్
- ములుగు మండలం పత్తిపల్లిలో భోగ్ భండారో నిర్వహణ



**ములుగు, మహా :** సంత్ సేవలాల్ మహారాజ్ సేవలు చిరస్మరణీయమని, బంజారాల ఆరాధ్యదైవాన్ని నిత్యం కొలుచుకోవడంతో లోకకళ్యాణానికి నిదర్శనమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా కిషన్ మహారాజ్ మహా భోగ్ బండారో కార్యక్రమంలో రవిచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవమని, పత్తిపల్లిలో ప్రత్యేక గుడి నిర్మించి కొలుచుకోవడం సంతోషకంగా ఉందన్నారు. గుడి విస్తరణ కోసం మంత్రి సీతక్కతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, నాయకులు మట్టెవాడ తిరుపతి, అభినయ్, లక్కీ, ధారవత్ సారయ్య, గోర్ సిక్వాడి సేనలు పోరిక రాజ్ కుమార్, రాహుల్, హరిలాల్, బాబు రవివర్మ, పోరిక నందా నాయక్, భీమ నాయక్, హట్కర్ హేమ్లాల్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన గురుకులాలు గా తీర్చి దిద్దుతున్నాం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు పలు అంశాలపై సమీక్ష
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్లు







**వరంగల్, మహా:** వరంగల్ జిల్లాలోని 75 ప్రభుత్వ సంక్షేమ శాఖల గురుకులు, వసతి గృహాల్లో వినూత్నంగా విద్యార్థుల డార్మెటరీ ల్లో ఫిర్యాదుల పెట్టె అమార్చే పద్ధతిని తీసుకొచ్చి, చలికాలంలో వేడి నీరు అందించడం, తరుచూ గురుకులాలను, పాఠశాలలను సందర్శిస్తూ విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని, దీని ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం, మౌలిక వసతులు కల్పించ బడుతున్నాయని, గురుకులాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తిస్తున్నాని కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరించగా చీఫ్ సెక్రెటరీ కలెక్టర్ ను అభినందించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు కలెక్టరేట్ విసి సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు.

**రైతు భరోసా పై..**

మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు.

రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.

**సాగునీటి సరఫరాపై**

సీఎస్ మాట్లాడుతూ.. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ సమీక్షిస్తూ ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు.

**వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలోని అన్ని ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వ్యవసాయ రబీ సీజన్ లో 2 లక్షల 28 వేల ఎకరాలు సాగు చేయడం జరిగిందని, రైతు భరోసా క్రింద లక్ష 63 వేల మందికి గాను 91 వేల రైతులకు వాటి ఖాతాల్లో డబ్బుకు జమ చేయడం జరిగిందని, సి ఎస్ సూచనల మేరకు ఈ ఈ స్థాయి లో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ, పోలీసు విభాగాలను సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్రమం గా ఫీడర్ చేసే వారిని అడ్డుకుంటూ చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తరచుగా తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత, విద్య బోధన మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి ఓలా షేర్లు

## పెట్టుబడిదారులకు రూ.40,000 కోట్లు లాస్

**మహా:** భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఓలా ఎలక్ట్రిక్ షేర్లు పడిపోతూనే ఉన్నాయి. సుమారు రూ.40,000 కోట్లు తుడిచిపెట్టుకుపోవడంతో పెట్టుబడిదారులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. లిస్టింగ్ తర్వాత ప్రారంభ పెరుగుదల రూ.66,000 కోట్ల విలువైన కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఇప్పుడు రూ.26,187.81 కోట్లకు తగ్గింది. గత ఏడాది ఆగస్టులో ఒక్కో షేరుకు రూ.76 చొప్పున అరంగేట్రం చేసిన ఈ స్టాక్, నిరంతర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మంగళవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (BSE)లో ఇది 3 శాతానికి పైగా తగ్గి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి రూ.58.84కి చేరుకుంది. పెరుగుతున్న నష్టాలు, తగ్గుతున్న ఆదాయం, కొనసాగుతున్న సేవా సంబంధిత సమస్యలు, మరోవైపు భారత స్టాక్ మార్కె



ట్ల పతనం ఈ స్టాక్ తగ్గడానికి కారణమయ్యాయి. గత వారం ఈ ఎలక్ట్రిక్ సంస్థ దాని ఏకీకృత నికర నష్టం 50 శాతం పెరిగిందని నివేదించింది. ఇది Q3 FY24లో రూ.376 కోట్ల నుండి Q3 FY25లో రూ.564 కోట్లకు పెరిగింది. సంస్థ నిర్వహణ ఆదాయం కూడా 19 శాతం తగ్గి రూ.1,296 కోట్ల నుండి రూ.1,045 కోట్లకు పడిపోయింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఈ త్రైమాసికంలో అధిక పోటీ తీవ్రత, సేవా సవాళ్ల కారణంగా నష్టాలు పెరిగాయని కంపెనీ పేర్కొంది. అయితే ఎలక్ట్రిక్ మొబిలిటీ అగ్రిగేటర్ సర్వీస్ సమస్యలు పరిష్కరమయ్యాయయని, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో తన ఉనికిని పెంచుకోవడంపై దృష్టి సారించిందని కంపెనీ చెప్పింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలో కంపెనీ మార్కెట్ వాటా గత ఏడాది డిసెంబర్‌లో 20 శాతం కంటే తక్కువగా పడిపోయింది. ఫిబ్రవరి 7న జరిగిన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో అక్టోబర్ నెలలో పండుగ అమ్మకాల కారణంగా బలమైన పనితీరు కనిపించిందని తెలిపింది. అయితే అధిక పోటీ తీవ్రత, సేవా సవాళ్ల కారణంగా మొత్తం త్రైమాసికం బలహీనంగా ఉందని కంపెనీ పేర్కొంది.

# కవాసకి నింజా 650పై బంపర్ డిస్కౌంట్..

## రూ. 45,000 వరకు తగ్గింపు ప్రయోజనాలు



**మహా:** మీరు మంచి, స్టైలిష్ స్పోర్ట్స్ బైక్ కొనాలని ఆలోచిస్తుంటే కవాసకి నింజా 650 బాగుంటుంది. ఈ గొప్ప బైక్‌పై కంపెనీ రూ. 45,000 వరకు తగ్గింపు ప్రయోజనాలను అందిస్తోంది. మీరు బైక్ ఎక్స్‌షోరూమ్ ధరపై దీనిని రీడీమ్ చేసుకోవచ్చు. అయితే ఈ ఆఫర్ ఫిబ్రవరి చివరి వరకు మాత్రమే చెల్లుతుంది. ఈ డిస్కౌంట్ ఆఫర్ వివరాలను తెలుసుకుందాం..

**కవాసకి నింజా 650 ఇంజిన్**

కవాసకి నింజా 650 దాని విభాగంలో అత్యుత్తమ స్పోర్ట్స్ టూరింగ్ బైక్‌లలో ఒకటి. ఇది పవర్‌ఫుల్ బైక్. సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది 649cc సమాంతరట్విన్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. 67బీహెచ్‌పీ శక్తిని, 64ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ 6స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. హైవేపై సాఫీగా ప్రయాణించడానికి, నగర ట్రాఫిక్‌లో అద్భుతమైన పనితీరును ఇస్తుంది.

**ఫీచర్లు**

ఫీచరల్లో నింజా 650 కూడా తక్కువేమీ కాదు. ఈ బైక్ TFT డిస్‌ప్లే(బ్లూటూత్ కనెక్టివిటీతో), ట్రాక్షన్ కంట్రోల్ కలిగి ఉంది. ఈ బైక్ డ్యూయల్‌ఛానల్ ఏబీఎస్, గొప్ప బ్రేకింగ్ అనుభవాన్ని కలిగి ఉంది. కవాసకి నింజా 650 మోడల్‌లో కొత్త రంగు ఆప్షన్స్ కూడా వస్తున్నాయి. దీంతో ఇది మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది.



# రియల్‌మీ పి సిరీస్ నుంచి రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లు లాంచ్!

**మహా:** రియల్‌మీ పీ3 ప్రో, రియల్‌మీ పీ3ఎక్స్ అనేవి రియల్‌మీ పీ సిరీస్ నుండి వచ్చిన తాజా ఫోన్లు. రియల్‌మీ పీ3 ప్రో 5G భారతదేశంలో మిడ్‌రేంజ్ పీ సిరీస్‌లో భాగంగా రియల్‌మీ పీ3X 5Gతో పాటు విడుదల చేశారు. రెండు ఫోన్లు 50మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా, 6,000mAh బ్యాటరీని కలిగి ఉన్నాయి. రియల్‌మీ పీ3 ప్రో 5జీ స్నాప్‌డ్రాగన్ 7s జెన్ 3 చిప్‌సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. అయితే పీ3ఎక్స్ 5జీ మీడియాటెక్ డైమెన్సిటీ 6400 SoCతో అమర్చబడింది. రెండు ఫోన్‌లు ఆండ్రాయిడ్ 15పై నడుస్తాయి. Realme UI 6.0తో వస్తాయి. రియల్‌మీ పీ3 ప్రో ధరలు రియల్‌మీ పీ3 ప్రో 5జీ 8జీబీ ర్యామ్ ప్లస్ 128 జీబీ స్టోరేజ్ మోడల్ రూ.23,999 నుండి ప్రారంభమవుతుంది. 8జీబీ ప్లస్ 256 జీబీ వేరియంట్ ధర రూ.రూ.24,999 కాగా 12 జీబీ ప్లస్ 256 జీబీ వేరియంట్ రూ.26,999 ధరకు అందిస్తుంది. ఈ ఫోన్ ఫిబ్రవరి 25 నుండి రియల్‌మీ వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ పర్పుల్, నెబ్యులా గ్లో, సాటర్న్ బ్రౌన్ అనే మూడు రంగులలో లభిస్తుంది.

# లాభాలకు బ్రేక్ మళ్లీ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



**మహా:** దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకుతున్నాయి. ఎనిమిది రోజుల తర్వాత.. సోమవారం స్వల్ప లాభాల్లో ముగియగా.. మంగళవారం మళ్లీ నష్టాల్లో ముగిశాయి. ఐటీ, పవర్ రంగాల సూచీలు రాణించి.. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గ్లోబల్ మార్కెట్లలో నెలకొన్న భయాల నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఫలితంగా మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. గత సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ మంగళవారం ఉదయం 76,073.71 స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కొద్ది సేపటికే నష్టాల్లోకి జరుకున్నాయి.

# ఇవే జియో హాట్ స్టార్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్





**మహా:** రీ బ్రాండింగ్ తరువాత జియోహాట్ స్టార్‌లో ఇప్పుడు డిస్నీ + హాట్ స్టార్, జియోసినిమా రెండింటి నుండి కంటెంట్ లభిస్తుంది. డిస్నీ + హాట్ స్టార్ యాప్ ఇప్పుడు జియో హాట్ స్టార్ యాప్‌గా మారింది. జియోసినిమా కూడా దీనికి రీడైరెక్ట్ అవుతుంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ లలో అందుబాటులో ఉన్న ఈ యాప్ ను వెబ్ సైట్ ద్వారా కూడా యాక్సెస్ చేసుకోవచ్చు. జియో హాట్ స్టార్‌తో వినియోగదారులు డిస్నీ + హాట్ స్టార్, జియోసినిమా అనే రెండు ప్లాట్ ఫామ్ ల నుండి కంటెంట్ ను ఒకే చోట ఆస్వాదించవచ్చు. అందువల్ల ఇది చాలా మందికి మరింత ఆకర్షణీయమైన ఎంపికగా మారుతుంది.

**జియో హాట్ స్టార్ కంటెంట్ ఏంటి?**

జియో హాట్ స్టార్ లో డిస్నీ హాట్ స్టార్ స్పెషల్స్, హెచ్‌బీఓ, పీకాక్, పారామౌంట్ ప్లస్, మార్వెల్, పిక్సర్, స్టార్ వార్స్, నేషనల్ జియోగ్రాఫిక్ సహా వివిధ సేవల కంటెంట్ లభిస్తుంది. ఇది డబ్బుకు మంచి విలువను అందించే కంటెంట్ రిచ్ సబ్‌స్క్రిప్షన్ గా మారుతుంది. జియో హాట్ స్టార్ లాంచ్ అయిన తరువాత చాలా మంది వినియోగదారుల్లో దీని ప్లాన్స్, వ్యాలిడిటీ, ధరలు.. తదితర విషయాలపై ఆనుమానాలు ప్రారంభమయ్యాయి. అయితే, ఇప్పటికే, డిస్నీ + హాట్ స్టార్, జియో సినిమా ల సబ్ స్క్రిప్షన్ ఉన్నవారు.. ఆయా సబ్ స్క్రిప్షన్ ల కాల వ్యవధి ముగిసే వరకు జియో హాట్ స్టార్ సేవలను ఉచితంగా పొందవచ్చు. అలాగే, ఇతరులు ఇప్పుడు కొత్తగా సబ్ స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. మీ యాక్టివ్ సబ్ స్క్రిప్షన్ లను తనిఖీ చేయడానికి, జియో హాట్ స్టార్ యాప్ లోకి లాగిన్ అవ్వండి. మై స్పేస్ విభాగానికి వెళ్లి, మీ యాక్టివ్ సబ్ స్క్రిప్షన్ లను వీక్షించడానికి ఎగువ ఎడమ మూలలో

**ఉన్న ప్లాన్ నేమ్ ఆప్షన్ మీద తట్టండి**

జియో హాట్ స్టార్ మొబైల్ ప్లాన్ అనేది బేసిక్ ప్లాన్. ఇది మొబైల్ డివైజెస్ కు మాత్రమే అందుబాటులో ఉంటుంది. మూడు నెలలకు రూ.149 ఖరీదు చేసే ఈ ప్లాన్ ను కేవలం ఒక డివైజ్ లో మాత్రమే వాడుకోవచ్చు. ఏడాది వెర్షన్ కూడా రూ.499కే లభిస్తుంది.

## దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL

# మహా కుంభమేళాలో

## మాజీ ఉపరాష్ట్రపతి పుణ్య స్నానం



**మహా:** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ లో మహా కుంభమేళా కొనసాగుతోంది. రోజుకు కోటి మందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటికే ఈ మహాకుంభమేళాలో పాల్గొన్న భక్తుల సంఖ్య 56 కోట్లు దాటింది. పలువురు ప్రముఖులు కూడా కుంభమేళాకు క్యూ కడుతున్నారు. ఇవాళ భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుటుంబసమేతంగా కుంభమేళాకు హాజరయ్యారు.భార్య, పిల్లలతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. అదేవిధంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా కుటుంబంతో కలిసి కుంభమేళాకు విచ్చేశారు. సింగర్ షాన్ కూడా కుటుంబ సమేతంగా కుంభమేళాలో పాల్గొని పవిత్ర స్నానం ఆచరించారు. వెంకయ్యనాయుడు, ప్రహ్లాద్ జోషి, షాన్ కుటుంబాలు పుణ్యస్నానాలు ఆచరించిన దృశ్యాలను కింది వీడియోల్లో మీరు కూడా చూడవచ్చు.



# 500 కోట్ల మందికి మెడికల్ ఆక్సిజన్ కొరత

**న్యూఢిల్లీ, మహా:** ప్రపంచ వ్యాప్తంగా సుమారు అయిదు వందల కోట్ల మందికి లేదా జనాభాలోని రెండింటమూడో వంతు మందికి మెడికల్ ఆక్సిజన్‌అందుబాటులో లేదని, దిగువ.. మధ్య తరగతి ఆదాయం ఉన్న దేశాల్లో ఈ పరిస్థితి ఉన్నట్లు లాన్సెట్ కమిషన్ తన రిపోర్టులో పేర్కొన్నది. మెడికల్ ఆక్సిజన్ భద్రతపై తొలిసారి లాన్సెట్ గ్లోబల్ హెల్త్ కమిషన్ ఈ నివేదికను తయారు చేసింది. మెడికల్ ఆక్సిజన్ అసమాన రీతిలో సరఫరా జరుగుతున్నట్లు రిపోర్టు పేర్కొన్నది. పేషెంట్ల చికిత్సలో మెడికల్ ఆక్సిజన్ చాలా కీలకమైంది. సర్జరీ, ఆస్తమా, ట్రామా, మెటర్నరీ, చైల్డ్ కేర్ సమయంలో ఆక్సిజన్ ఎక్కువగా అవసరం ఉంటుంది.కోవిడ్ 19 లాంటి మహమ్మారిని ఎదుర్కొనేందుకు .. మెడికల్ ఆక్సిజన్ సిద్ధంగా ఉండాలని అంతర్జాతీయ పరిశోధకులు ఈ నివేదికలో అభిప్రాయపడ్డారు. మెడికల్ ఆక్సిజన్ అవసరమైన పేషెంట్లలో.. 82 శాతం మంది దిగువ, మధ్య ఆదాయ దేశాల్లోనే ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. దీంట్లో 70 శాతం మంది దక్షిణ, తూర్పు ఆసియా, పసిఫిక్, సబ్ సహారా ప్రాంతాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఎలాన్ మస్క్‌తో రిలేషన్‌పై అష్లీ క్లెయిర్



**మహా:** నా ఐదు నెలల బిడ్డకు టెస్లా చీఫ్ ఎలాన్ మస్కే తండ్రి అని చెప్పి సంచలనం రేపిన రచయిత్రి అష్లీ సెయింట్ క్లెయిర్. ఇప్పుడు మస్క్‌తో తన సంబంధం ఎలా మొదలైందనే వివరాలను వెల్లడించింది. ఎలాన్ మస్క్ చాలా ఫన్నీగా ఉంటాడని 26 ఏళ్ల అష్లీక్లెయిర్ చెప్పింది. ఆయన చాలా తెలివైన వ్యక్తని, సాదాసీదాగా ఉంటాడని, అందుకే ఆయన తన కలల్లోకి వచ్చాడని క్లెయిర్ పేర్కొంది. 'ఎప్పుడైనా శాన్ ఫ్రాన్సిస్కోకుగానీ, ఆస్టిన్‌కుగానీ వచ్చావా..?' అని ఒకానొక సందర్భంలో మస్క్ తనను అడిగాడని, దాంతో 'బాబిలోన్ బీ' వెబ్‌సైట్‌కు పనిచేసిన సమయంలో పని నిమిత్తం తాను తరచూ ఆస్టిన్‌కు, టెక్సాస్‌కు వస్తూ ఉండేదాన్నని చెప్పానని అష్లీ క్లెయిర్ తెలిపింది. ఆ తర్వాత తాను మస్క్‌ను ఇంటర్వ్యూ చేసేందుకు శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లానని, ఇంటర్వ్యూ తర్వాత తమ ఇద్దరి మధ్య రొమాన్స్ మొదలైందని క్లెయిర్ చెప్పింది. ఆ తర్వాత మస్క్ నుంచి తన మొబైల్‌కు ఒక సందేశం వచ్చిందని, 'ఈ రాత్రికి రోడ్ ఐలాండ్‌కు వెళ్తున్నాం' అనేది ఆ సందేశం సారాంశమని ఆమె వెల్లడించింది. అలా మొదలైన తమ సంబంధం తాను గర్భం దాల్చేదాకా కొనసాగిందని క్లెయిర్ తెలిపింది. ఆ తర్వాత విషయం బయటికి రావద్దని మస్క్ తనను కోరాడని, అందుకే తన దగ్గరి వాళ్లతో మినహా మరెవ్వరికీ తన గర్భం గురించి తెలియకుండా జాగ్రత్త పడ్డానని ఆమె చెప్పింది. ప్రస్తుతం మస్క్ తనకు ఓ లగ్జరీ అపార్టుమెంట్, భారీగా ఆర్థిక భద్రత కల్పించారని.. కానీ ఇద్దరి మధ్య ఎలాంటి శారీరక సంబంధం లేదని పేర్కొంది. ఇప్పటికి కూడా తాను మస్క్‌తో కొడుకును కన్న విషయాన్ని రహస్యంగా ఉంచుదామని అనుకున్నానని, కానీ మీడియా తనను బెదిరించి విషయాన్ని బయటపెట్టేలా చేసిందని అష్లీ సెయింట్ క్లెయిర్ వెల్లడించింది. మీడియా బెదిరింపులతో విషయాన్ని బయటపెట్టినందుకు తనకు బాధగా ఉందని చెప్పింది. అయితే విషయం బయటకు రావడంతో తనకు ఒక రకమైన రిలీఫ్ దక్కిందని, రహస్యంగా జీవించాల్సిన దుస్థితి పోయిందని పేర్కొంది. కాగా, ఎలాన్ మస్క్‌తో కలిసి తాను ఓ బిడ్డకు జన్మనిచ్చినట్లు క్లెయిర్ ఇటీవల ఆరోపించింది. ఆ బిడ్డ మస్క్‌కు 13వ సంతానమని తెలిపింది. తమ చిన్నారి గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని ఆమె వేడుకుంది. తన బిడ్డను సురక్షితంగా పెంచేందుకు కృషిచేస్తానని చెప్పింది. కాగా, క్లెయిర్ ఒక రచయిత్రి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. తాను రాసిన 'ఎలిఫెంట్స్ ఆర్ నాట్ బర్డ్స్' అనే పుస్తకంతో ఆమెకు పేరు తెచ్చింది. అయితే అష్లీ క్లెయిర్ ఆరోపణలపై ఎలాన్ మస్క్ ఇంతవరకు అవుననిగానీ, కాదనిగానీ స్పందించలేదు.



# బొలివియా బస్సు ప్రమాదంలో 30 మంది మృతి

## యోకెల్లా జిల్లాలోని కొండ మీద నుంచి బస్సు సుమారు 800 మీటర్ల కిందకు పడిపోయింది

**యోకెల్లా, మహా:** బొలివియాలోని పర్వత ప్రాంతంలో బస్సు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 30 మంది మరణించారు. యోకెల్లా జిల్లాలోని కొండ మీద నుంచి బస్సు సుమారు 800 మీటర్ల కిందకు పడిపోయింది. ఈ ప్రమాదంలో మరో 14 మంది గాయపడినట్లు అధికారులు చెప్పారు. బొలివియాలో అత్యంత ప్రమాదకరమైన రోడ్లు ఉన్నాయి. అక్కడ పర్వత ప్రాంతాలు ఎక్కువ కావడం వల్ల .. వాహనాలు లోయలో పడే ఘటనలు కూడా ఎక్కువే. పొటోసీ, ఒరూరో నగరాల మధ్య ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు.అతివేగంగా వెళ్లడం వల్ల .. డ్రైవర్ బస్సును కంట్రోల్ చేయలేకపోయినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఏడాది బొలివియాలో జరిగిన ఘోరమైన రోడ్డు ప్రమాదంగా పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బొలివియాలో భయానక రోడ్డు ప్రమాదాలు జరగడం సాధారణమే. గత నెలలో పొటోసీ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో 19 మంది మరణించారు. ఆ దేశంలో సగటున ఏడాదికి 1400 మంది వివిధ రకాల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ దేశ జనాభా కోటి 20 లక్షల మంది.

# రన్‌వేపై అదుపుతప్పి బోల్తా పడిన విమానం



**టొరంటో, మహా:** మరో విమాన ప్రమాదం జరిగింది. అయితే అమెరికాలో కాదు.. ఈసారి దాని పొరుగునే ఉన్న కెనడాలో. సోమవారం సాయంత్రం (స్థానిక కాలమానం ప్రకారం) టొరంటో పియర్సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెను ప్రమాదం తప్పింది. విమానం ల్యాండ్ అయిన తర్వాత రన్‌వేపై అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో 18 మంది గాయపడ్డారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అదికారులు వెల్లడించారు. ప్రమాద సమయంలో విమానంలో 80 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు.

# జమ్ముకశ్మీర్‌లో అతిపెద్ద రాబిట్ ఫామ్

## కనువిందు చేస్తున్న భిన్న జాతుల కుందేళ్లు

**జమ్ముకాశ్మీర్, మహా:** జమ్ముకశ్మీర్ రాష్ట్రం బారాముల్లా జిల్లా లోని పట్టన్ పట్టణంలో అతిపెద్ద అంగోరా రాబిట్ ఫామ్ ను ఏర్పాటు చేశారు. ఈ రాబిట్ ఫామ్ పిల్లలను, పెద్దలను, యువతను ఎంతో ఆకట్టుకుంటోంది. జనం పెద్ద సంఖ్యలో ఈ ఫామ్‌ను సందర్శిస్తున్నారు. ఫామ్‌లోని రకరకాల కుందేళ్లు సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి.ఈ ఫామ్‌కు సంబంధించిన వివరాలను జమ్ముకశ్మీర్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వసీం ముజఫర్ మాలిక్ కొన్ని వివరాలను వెల్లడించారు. తమ దగ్గర మొత్తం 727 కుందేళ్లు ఉన్నాయని ఆయన చెప్పారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా కుందేళ్ల ఫామ్ పెట్టుకుని ఉపాధి పొందవచ్చని ఆయన అన్నారు. ఈ ఫామ్ నుంచి కొందరు పెంచుకునేందుకు, కొందరు మాంసం కోసం కుందేళ్లను తీసుకువెళ్తుంటారని ఆయన చెప్పారు.ఈ రాబిట్ ఫామ్‌కు మంచి స్పందన ఉందని, పిల్లలు తమ పేరెంట్స్‌ను తీసుకుని వచ్చి ఫామ్‌ను సందర్శిస్తున్నారని వసీం తెలిపారు. ఈ ఫామ్‌లను విస్తరింపజేస్తే నిరుద్యోగం కచ్చితంగా తగ్గుతుందని అన్నారు. ఫామ్‌ను ఏర్పాటు చేయదల్చుకున్న వాళ్లు తమను సంప్రదించవచ్చని చెప్పారు. కనువిందు చేస్తున్న రకరకాల కుందేళ్లను కింది వీడియోలో చూడవచ్చు.



# ఇంజినీరింగ్ విద్యార్థుల గెంటివేత



**భువనేశ్వర్, మహా:** ఢిల్లీలోని నేపాల్‌ఎంబసీకి చెందిన ఇద్దరు అధికారులు ఇవాళ ఒడిశాలోని కళింగ ఇంజినీరింగ్ కాలేజీ విజిట్ చేయనున్నారు. రెండు రోజుల క్రితం ఓ విద్యార్థిని తన హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్నది. ఆ ఘటనను నిరసిస్తూ ఆ కాలేజీలో చదువుతున్న నేపాలీ విద్యార్థులు భారీ ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ కాలేజీ యాజమాన్యం నిరసన చేస్తున్న విద్యార్థుల్ని.. బలవంతంగా కాలేజీ నుంచి గెంటివేసింది. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని.. బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నది. ఆమెను ప్రకృతి లంసల్‌గా గుర్తించారు. నేపాలీ విద్యార్థుల ఆందోళనతో క్యాంపస్‌లో ఉద్రిక్తత నెలకొన్నది. విద్యార్థుల్ని క్యాంపస్ నుంచి తరిమేసిన అధికారులు.. వాళ్లను కటక్ రైల్వే స్టేషన్‌లో వదిలేశారు. ఈ ఘటన పట్ల నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ స్పందించారు.

# రజనీకాంత్ కూలీలో బుట్ట బొమ్మ స్పెషల్ సాంగ్..!



సూపర్ స్టార్ రజనీకాంత్ తన అప్‌కమింగ్ సినిమాలతో ప్రస్తుతం ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. ఇప్పటికే జైలర్ 2 అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తలైవా మరోవైపు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో, సాంగ్ ఆకట్టుకుంటున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పాట కోసం బుట్ట బొమ్మ పూజా హెగ్దేను తీసుకోబోతున్నట్లు తమిళ చిత్ర సీమలో వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు పూజా హెగ్దే ప్రస్తుతం దళపతి విజయ్‌తో కలిసి జన నాయగన్ అనే చిత్రంలో నటిస్తుంది.



# విశ్వనాధుడి సేవలో విజయ్ దేవరకొండ



అగ్ర నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల మహాకుంభమేళాలో పాల్గొని పవిత్రస్నానమాచరించారు. అనంతరం కుటుంబ సమేతంగా ఆయన కాశీ విశ్వనాథుడ్ని దర్శించుకున్నారు. తాజాగా ఈ ఫొటోలను తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేశారు విజయ్ దేవరకొండ. ప్రియమైన వ్యక్తులతో కలిసి చేసిన కాశీ యాత్ర ఎన్నో మధురానుభూతులను మిగిల్చిందని, మన ధార్మిక సంస్కృతితో మమేకమవుతూ చేసిన గొప్ప ప్రయాణమిదని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. విజయ్ దేవరకొండ షేర్ చేసిన ఫొటోల్లో దర్శకుడు వంశీ పైడిపల్లి, అల్లు అర్జున్ సతీమణి స్నేహా రెడ్డి కూడా ఉన్నారు.



# మహర్దశ మొదలైంది

## బంపర్ ఆఫర్ కొట్టేసిన భాగ్యశ్రీ బోర్సే

ఔరా అనిపించే ఔరంగబాద్ అందం భాగ్యశ్రీ బోర్సే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ అగ్ర కథానాయకుడు సూర్య సరసన నటించే ఛాన్స్ ఈ ముద్దుగుమ్మని వరించినట్టు చెన్నై మీడియాలో బలంగా వార్తలొస్తున్నాయి. సూర్య కథానాయకుడిగా తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మించనుంది. జీవీ ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా ఖాయం అయ్యిందట. మే నెలలో షూటింగ్ మొదలు కానున్నట్టు సమాచారం. తొలి సినిమా 'మిస్టర్ బచ్చన్' ఫలితం ఎలా ఉన్నా.. భాగ్యశ్రీబోర్సే మాత్రం అందంతో మార్కులు కొట్టేసి యూత్‌ని కట్టిపడేసింది. అందుకే ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'కాంత' సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్నది భాగ్యశ్రీబోర్సే. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. రామ్ పోతినేని హీరోగా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేం మహేశ్‌బాబు తెరకెక్కిస్తున్న చిత్రంలోనూ భాగ్యశ్రీనే కథానాయిక. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న 'కింగ్‌డమ్'లోనూ భాగ్యశ్రీనే హీరోయిన్. ఈ లైనప్‌ని బట్టి చూస్తుంటే.. ఈ ముద్దుగుమ్మకు మహర్దశ మొదలైందనిపిస్తుంది.

# క్రీడా వార్తలు | SPORTS NEWS




# పాక్ క్రికెట్‌లో నవోదయం!

అది 1996 మార్చి 17. లాహోర్‌లో విల్స్ ప్రపంచకప్ (వన్డే) ఫైనల్. ఆస్ట్రేలియాను ఓడించిన అనంతరం శ్రీలంక సారథి అర్జున రణతుంగ వరల్డ్‌కప్ టైటిల్‌ను సగర్వంగా పైకెత్తుకున్నప్పుడు అక్కడున్న ఏ ఒక్క పాకిస్థానీ క్రికెట్ అభిమాని కూడా ఊహించి ఉండడు.. తమ దేశంలో మరో ఐసీసీ టోర్నీని ప్రత్యక్షంగా వీక్షించాలంటే ముప్పై ఏండ్లు ఆగాల్సి వస్తుందని! కానీ 2009లో ఇదే లాహోర్‌లో అదే శ్రీలంక క్రికెట్ జట్టుపై ఉగ్రమూకలు జరిపిన కాల్పుల ఘటనకు ఆ దేశం భారీ మూల్యమే చెల్లించుకుంది. ఒకానొక దశలో పాక్ క్రికెట్ భవిష్యత్తే ప్రశ్నార్థకమైంది. ఐసీసీ టోర్నమెంట్ సంగతి దేవుడెరుగు! కనీసం తమ దేశంలో పర్యటించేందుకు రావడానికే ఇతర జట్లు జంకే దుస్థితి. ఇతర దేశాల బోర్డులను బతిమాలి బామాలినా పాక్‌కు రాకపోయేసరికి చివరికి తటస్థ వేదికలలో తమ మ్యాచ్‌లను నిర్వహించుకోవాల్సిన దయనీయ పరిస్థితి.

ఒకవైపు పక్కనే ఉన్న భారత్‌తో పాటు శ్రీలంకలో ఐసీసీ టోర్నీలు, ఐపీఎల్‌తో క్రికెట్ కళకళలాడుతుంటే పాక్‌లో మాత్రం ఒక తరం అభిమానులకు ద్వైపాక్షిక సిరీస్‌లనూ చూసే అవకాశమే లేకుండా పోయింది. ఫలితంగా ఆదాయం లేక పీసీబీ సంక్షోభ స్థితికి వెళ్లింది. దేశవాళీల్లో మ్యాచ్‌ల నిర్వాహణకూ డబ్బుల్లేని దుస్థితి! కానీ మూడు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత పాక్.. ఒక ఐసీసీ టోర్నీకి ఆతిథ్యమిస్తోంది. ఎనిమిదేండ్ల విరామం అనంతరం చాంపియన్స్ ట్రోఫీ ఈనెల 19 నుంచి పాకిస్థాన్‌లో ప్రారంభం కానుంది. ఇది ఆ దేశ క్రికెట్ పునరుజ్జీవానికి కచ్చితంగా నవోదయమే! క్రికెట్‌ను అమితంగా ఇష్టపడే ఆ దేశంలో ప్రతిభావంతులైన క్రికెటర్లకు ఈ టోర్నీ ఎంతగానో స్ఫూర్తి నింపుతుందనడంలో సందేహమే లేదు.

## పీసీబీ సామర్థ్యానికి కఠిన పరీక్ష

నిత్యం కలహాలు, ఉగ్ర దాడులు, అశాంతి, రాజకీయ అనిశ్చితి, ఆకలితో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌లో క్రికెట్‌కు పూర్వవైభవం తేవాలని యత్నిస్తున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి ఈ టోర్నీ నిర్వహణ ఓ లిట్మస్ టెస్ట్ వంటిది. భద్రతా కారణాల రీత్యా భారత్.. పాక్‌లో ఆడేందుకు నిరాకరించడంతో ఆ దేశం భారీ ఆదాయాన్ని కోల్పోయింది. కాగా గతేడాది పాక్ మాజీ సారథి, పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టడంతో అక్కడ చెలరేగిన అల్లర్లు ఇంకా పూర్తి స్థాయిలో చల్లారలేదు. ద్రవ్యోల్బణంతో అక్కడ జనం ఆకలితో అలమటిస్తూ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారు. ఆందోళనకారుల ముసుగులో ఉగ్రమూకలు వారి ద్వారా చాంపియన్స్ ట్రోఫీకి ఆటంకం కలిగించే ప్రమాదమూ లేకపోలేదు. అయితే లాహోర్, కరాచీ, రావల్పిండిలో నిర్వహించబోయే ఈ టోర్నీని సాఫీగా జరిపించేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం సుమారు 15వేల మంది భద్రతా సిబ్బందిని నియమించింది. వంద రోజుల్లోనే స్టేడియాలలో పునర్నిర్మాణ పనులను పూర్తి చేసిన పీసీబీ.. టోర్నీని ఏ మేరకు విజయవంతంగా నిర్వహిస్తుందనేది ఆసక్తికరం!

# బీసీసీఐ యూటర్న్

## ఛాంపియన్స్ ట్రోఫీ కోసం క్రికెటర్లు ఫ్యామిలీని తీసుకెళ్లొచ్చు.. అయితే ఓ కండిషన్..!





ఛాంపియన్స్ ట్రోఫీ (Champions Trophy) కోసం టీమ్ ఇండియా ఆటగాళ్లు దుబాయ్ (Dubai) చేరుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అక్కడ ప్రాక్టీస్‌ను కూడా మొదలు పెట్టారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితోపాటు ఆటగాళ్లంతా నెట్స్‌లో చమటోడుస్తున్నారు. ఈ టూర్‌లో ఆటగాళ్లకు బీసీసీఐ (BCCI) పది షరతులు పెట్టిన విషయం తెలిసిందే.

ఇటీవల కాలంలో విదేశీ పర్యటనల్లో టీమ్ ఇండియా పేలవ ప్రదర్శన నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. బోర్డు నిర్ణయం ప్రకారం.. ఆటగాళ్లు కనీసం 45 రోజులు, అంతకంటే ఎక్కువ రోజులు విదేశాలకు వెళ్తేనే.. జట్టులోని సభ్యులతో వారి ఫ్యామిలీలు గరిష్టంగా రెండు వారాల పాటు ఉండేందుకు అనుమతి ఉంటుంది. అయితే, దుబాయ్ పర్యటనకు మాత్రం ఫ్యామిలీని అనుమతించలేదని వార్తలు వచ్చాయి.

అంతేకాదు వ్యక్తిగత సిబ్బందిని కూడా అనుమతించలేదని తెలిసింది. రోహిత్ సేన దుబాయ్‌లో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో, ఫిబ్రవరి 23న పాకిస్థాన్‌తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది. మొత్తం ఈ పర్యటన వ్యవధి మూడు వారాల కంటే కొంచెం ఎక్కువగా ఉండటంతో.. ఆటగాళ్లతో వారి కుటుంబాలను బీసీసీఐ అనుమతించలేదు. బీసీసీఐ నిర్ణయంతో ఇప్పటి వరకూ విదేశీ పర్యటనలకు కుటుంబాలతో సహా వచ్చిన క్రికెటర్లు ఈసారి సింగిల్స్‌గా రావాల్సి వచ్చింది.

అయితే, తాజాగా ఈ విషయంలో బీసీఐ యూటర్న్ తీసుకున్నట్లు తెలిసింది. ఆటగాళ్లకు కొంత మినహాయింపు ఇచ్చినట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీలో క్రికెటర్లు కుటుంబ సభ్యులను తీసుకెళ్లేందుకు అనుమతించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. అయితే, ఓ షరతు పెట్టినట్లు (One Condition) పేర్కొన్నాయి. ట్రోఫీ మొత్తంలో ఏదైనా ఒక మ్యాచ్ కోసం మాత్రమే కుటుంబసభ్యులను అనుమితిస్తారట. ఈ విషయంలో ఆటగాళ్లు చర్చించుకుని బీసీసీఐకి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆటగాళ్ల అభ్యర్థన మేరకు బీసీసీఐ అందుకు తగిన ఏర్పాటు చేస్తుందని క్రికెట్ వర్గాలు వెల్లడించినట్లు మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.



## చాంపియన్స్ ట్రోఫీ జలక్

### స్వదేశానికి భారత బౌలింగ్ కోచ్

**న్యూఢిల్లీ:** చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ జలక్ తగిలింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ .. తన స్వదేశానికి వెళ్లాడు. దుబాయ్ నుంచి అతను .. దక్షిణాఫ్రికాకు పయనం అయ్యాడు. మోర్కెల్ తండ్రి కన్నుమూశాడు. దీంతో అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అతను స్వదేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. సోమవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు బౌలింగ్ కోచ్ మోర్కల్ హాజరుకాలేదు. మోర్కల్ మళ్లీ ఎప్పుడు జట్టుతో కలుస్తాడన్న క్లారిటీ లేదు. అతను లేకపోవడం వల్ల చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా తొలి మ్యాచ్ ఆడనున్నది. మూడు వారాలు సాగి చాంపియన్స్ ట్రోఫీ శనివారం నుంచి ప్రారంభంకానున్నది. కరాచీలో పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ఉంటుంది. ట్రోఫీ కోసం మొత్తం 8 జట్లు పోటీపడుతున్నాయి. ఇండియా తన మ్యాచుల్ని దుబాయ్‌లో ఆడనుండగా, మిగితా జట్లు పాక్ వేదికల్లో పోటీపడనున్నాయి. 2017లో చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ గెలుచుకున్నది. 8 ఏళ్ల తర్వాత మళ్లీ సీటీ టోర్నీ నిర్వహిస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com